PRGI - TGTEL/25/A0348

జాతీయ తెలుగు దినపత్రిక

Published by
తెలంగాణ - ఆంధ్ర ప్రదేశ్

# సందేశం టైమ్స్

నిజం దాగదు - వార్త ఆగదు

శుక్రవారం 02-10-2026 | పేజీలు : 8 | వెల రు : 2/- | సంపుటి : 2 సంచిక :122 | ప్రచురణ: సూర్యాపేట | ఎడిటర్ : శెట్టి వెంకటేష్


# ఫ్లైదుబాయ్ ఘటన.. గొడ్డలితో దాడి చేశాడా?

అపస్మారక స్థితిలోనూ.. ధైర్యం చూపిన మచ్చర్




కెప్టెన్ స్మిత్ మచ్చర్

వయసు: 39 | ఇద్దరు పిల్లలు

**ఫైదుబాయ్ విమానంలో కెప్టెన్‌పై దాడి**

ఫైదుబాయ్ మంటల్లో విమాన కెప్టెన్ స్మిత్ మచ్చర్‌పై తీవ్ర దాడులు అయ్యాయి. తల, చేతులపై కత్తి గాయాలతో తీవ్ర రక్తస్రావం జరిగింది.



విమానంలోనే డెంటిస్ట్ ప్రథమ చికిత్స



గాయాలున్నా... కాక్‌పిట్ డోర్ తెరిచారు



తర్వాత అపస్మారక స్థితికి వెళ్లారు



వయసు 39, ఇద్దరు పిల్లలు ఉన్నారని డెంటిస్ట్‌కు తెలిపారు



ల్యాండింగ్ తర్వాత సౌదీ వైద్య బృందం చికిత్స అందించింది

ఒక పైలట్.. వేలాది ప్రయాణికులకు భద్రత । ధైర్యం, బాధ్యత, సేవకు నిదర్శనం

పైలట్ ప్రాణాలకు ప్రమాదం లేదని వైద్యులు తెలిపారు.

మచ్చర్ కుటుంబంతో ప్రధాని మోదీ మాట్లాడారు.

2లో



"మీ ధైర్యాన్ని దేశం ఎప్పటికీ మర్చిపోదు."

--- నరేంద్ర మోదీ

# ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్



హైదరాబాద్: దసరా పండుగ సమీపిస్తున్న వేళ ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ సర్కారు శుభవార్త చెప్పింది. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు 2024 నుంచి పెండింగ్‌లో ఉన్న డీఏల్లో రెండింటికి సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశమైన కేబినెట్ ఆమోదం తెలిపింది. డీఏల వల్ల రాష్ట్రప్రభుత్వంపై రూ.2,500 కోట్ల అదనపు భారం పడుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. కేబినెట్ భేటీ ముగిసిన తర్వాత మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ .. మంత్రి వర్గ నిర్ణయాలను మీడియా సమావేశంలో వివరించారు.

ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో విద్యుత్ వినియోగం పెరిగిందని, నిన్న ఒక్కరోజే 19,892 మెగా వాట్ల విద్యుత్ వినియోగం జరిగిందన్నారు. నిన్నటితో వర్షాకాలం ముగిసినట్టు వాతావరణశాఖ తెలిపిందని, సగటున 17శాతం మేర తక్కువ వర్షపాతం నమోదైందన్నారు. దాదాపు 235 మండలాల్లో తీవ్ర వర్షాభావంతో కరవు పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఎల్‌నినో పరిస్థితులపై కేబినెట్ అత్యవసర నివేదిక సిద్ధం చేస్తోందని తెలిపారు. కేబినెట్ సబ్ కమిటీ నివేదిక సిద్ధం చేశాక.. త్వరలో కేబినెట్ సమావేశమవుతుందన్నారు. ఎల్‌నినో పరిస్థితులపై త్వరలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం నిబంధనల మేరకు 5,800 మెగావాట్ల విద్యుత్ కొనుగోలుకు టెండర్లు పిలవాలని నిర్ణయించినట్టు తెలిపారు. తెలంగాణ డిజిటల్ మీడియా అడ్వర్టైజ్‌మెంట్ పాలసీకి కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. తొలిదశలో కోహెడ ఫ్రూట్ మార్కెట్‌కు రూ.650 కోట్లు మంజూరుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందని పొంగులేటి వివరించారు.

# 9/11 తరహా మారణహోమాన్ని భారతీయుడు నివారించాడు: మోదీ

**ఫ్లైదుబాయ్ పైలట్ స్మిత్ మచ్చర్‌పై మోదీ ప్రశంసలు.**

- ప్రాణాలకు తెగించి 174 మందిని కాపాడారు.
- 9/11 తరహా మారణహోమాన్ని నివారించారు: మోదీ.
- మచ్చర్ ధైర్యం, సమయస్ఫూర్తిని ప్రధాని కొనియాడారు.
- ఆయన దేశ గౌరవాన్ని పెంచారని మోదీ పేర్కొన్నారు.
- మచ్చర్ గతంలో స్పైస్‌జెట్‌లో 10 ఏళ్లు పనిచేశారు.
- మచ్చర్ ధైర్యసాహసాలను స్పైస్‌జెట్ ప్రశంసించింది.



ప్రాణాలకు తెగించి 174 మందిని కాపాడిన ఫ్లైదుబాయ్ పైలట్, భారతీయుడు స్మిత్ మచ్చర్ పై అంతర్జాతీయంగా ప్రశంసలు కురుస్తున్నాయి. ప్రధాని మోదీ మరోసారి ఆయన్ను కొనియాడారు. 9/11 తరహా మారణహోమాన్ని భారతీయుడు నివారించారని అభినందించారు. యూపీఎస్సీ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా దిల్లీలో జరిగిన కార్యక్రమంలో మోదీ మాట్లాడారు.

"నిన్న జరిగిన ఘటనలో కెప్టెన్ స్మిత్ మచ్చర్ అసాధారణ సహనం, సమయస్ఫూర్తి, ధైర్యంతో స్పందించారు. ఇజ్రాయెల్ ప్రధాని చెప్పినట్టుగా.. ఒక భారతీయుడు 9/11 తరహా మారణహోమాన్ని నివారించారు. ఆయన మన దేశ గౌరవాన్ని పెంచారు" అని ప్రధాని పేర్కొన్నారు.

**కెప్టెన్.. మీరు మా అందరికీ హీరో: స్పైస్‌జెట్**

ఫ్లైదుబాయ్ విమానయాన సంస్థలో చేరకముందు.. మచ్చర్ స్పైస్‌జెట్‌లో విధులు నిర్వర్తించిన సంగతి తెలిసిందే. తాజా ఘటన నేపథ్యంలో స్పైస్‌జెట్ స్పందించింది. "ఫ్లైదుబాయ్ విమానంలో కెప్టెన్ స్మిత్ మచ్చర్ ప్రదర్శించిన ధైర్యసాహసాలు ఎన్నో ప్రాణాలను కాపాడాయి. ఆయన స్పైస్‌జెట్‌లో 10 ఏళ్లపాటు పనిచేశారు.

పేజి 2లో ▶

## సర్ ప్రక్రియ గడువు మళ్లీ పొడిగించే ఉద్దేశం లేదు:



2లో

- ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ లో భాగంగా 92 లక్షల మందికి నోటీసులు ఇచ్చామని రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ సుదర్శన్‌రెడ్డి తెలిపారు.

# ఆస్తులపై విచారణకు సిద్ధమా?

## సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్

- ఆస్తులపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణకు సిద్ధమా? అని కేటీఆర్ సవాల్
- రేవంత్‌కు చిత్తశుద్ధి ఉంటే విచారణకు రావాలని డిమాండ్
- తప్పు తేలితే ఏ శిక్షకైనా సిద్ధమని కేటీఆర్ వెల్లడి
- అమెరికాలో ఉద్యోగం చేసి సంపాదించిన డబ్బుతో 2006లో హోటల్ ఏర్పాటు
- ప్రస్తుతం మూడు హోటళ్లు ఉన్నాయని కేటీఆర్ తెలిపారు
- తన హోటళ్లకు రేవంత్ ఉచిత ప్రచారం చేశారని వ్యాఖ్య
- అఫిడవిట్‌లోని వివరాలనే రేవంత్ చెప్పారని కేటీఆర్ పేర్కొన్నారు
- రేవంత్ విద్యపై కేటీఆర్ విమర్శలు చేశారు




2లో

## ఖైరతాబాద్‌లో పొరపాటున ఓడిపోయాం.. ఈసారి గెలుపు ఖాయం: కిషన్‌రెడ్డి



తెలంగాణ ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్‌తో భాజపాకు పొత్తు ఉండదని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు.

2లో

## కరువు మండలాల గుర్తింపులో రెవెన్యూ అధికారులతో సమన్వయం చేయాలి



2లో

## ఖైరతాబాద్ ఉపఎన్నికపై విజయారెడ్డి పిటిషన్..

**విచారణ వాయిదా**



2లో

# వృద్ధుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉంది



- 33 జిల్లాల్లో దశలవారీగా వృద్ధాశ్రమాలు
- చేయూత పింఛన్ ద్వారా 15.60 లక్షల మందికి లబ్ధి
- వృద్ధాప్యంలో ఆర్థిక భారం పడకుండా పది లక్షల వరకు నగదు రహిత వైద్యం
- వృద్ధుల సంరక్షణ కోసం 1700 మందికి జెరియాట్రిక్ కేర్ వింగ్ లో

వృద్ధుల గౌరవం, భద్రత, ఆరోగ్యం, ఆర్థిక భరోసాకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ స్పష్టం చేశారు. వృద్ధులు తమ సమస్యలను సులభంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేలా ప్రతి జిల్లాలో ప్రత్యేక అధికారిని నియమించే దిశగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వృద్ధుల సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాల అమలు, వారి హక్కుల పరిరక్షణ,

పేజి 2లో ▶

జాతీయ తెలుగు దినపత్రిక
సందేశం టైమ్స్
02-10-2026

# సంపాదకీయం

## అభిశంసనకు సరిపడే దుర్వినియోగం!

అభిశంసనకు అర్హుడు అయ్యేందుకు ఎన్నికల సంఘం (ఈసీఐ) ప్రధానాధికారి ఇంకెంత అనుచితంగా వ్యవహరించాలి? ఈ ఏడాది తొలినాళ్లలో సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు ప్రతిపాదించిన అభిశంసన తీర్మానాన్ని సమర్థిస్తూ ఆరు నెలల క్రితం ఇదే కాలమ్ ('సీఈసీ అభిశంసన అవివేకమా?' మార్చి 19)లో నేను అడిగిన ప్రశ్న అది. నేను పొరపడ్డాను. ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) తీరు తెన్నులపై ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్‌సింగ్ సంధూ, వివేక్ జోషీల మధ్య నెలకొన్న అభిప్రాయ భేదాల గురించి 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' ఇటీవల ప్రచురించిన ఒక పరిశోధనాత్మక కథనాన్ని చదివితే మీరూ, నేనూ ఊహించిన దానికంటే ఎక్కువగా వారు నిబంధనల ఉల్లంఘనకు పాల్పడగలరని, పాల్పడ్డారని విశదమవుతుంది. ఇంకా ఏమైనా సందేహాలు ఉంటే ఈసీఐ సెప్టెంబర్ 26న స్వయంగా విడుదల చేసిన పత్రికా ప్రకటన (ప్రెస్‌నోట్) వాటిని పూర్తిగా తొలగిస్తుంది. ఈ ఈసీఐ ప్రెస్‌నోట్ అర్థం ఎన్నికల కమిషనర్లు తాము చేసిన తప్పులను స్వయంగా ఒప్పుకోవడమే. సీఈసీ జ్ఞానేశ్‌ను అభిశంసించేందుకు ఆ ప్రెస్‌నోట్‌లో చట్టపరమైన ఆధారాలు ఉన్నాయి. ఆ నోట్‌ను ఆమోదించిన ఇద్దరు ఎన్నికల కమిషనర్లను తొలగించేందుకు కూడా దానిలో చట్టపరమైన ఆధారాలు బలంగా ఉన్నాయి.

ఎన్నికల కమిషన్ అధికారాలకు సంబంధించిన రాజ్యాంగ అధికరణ 324(5) ప్రకారం, సుప్రీంకోర్టు న్యాయమూర్తిని పదవి నుంచి తొలగించేందుకు అనుసరించే పద్ధతినే సీఈసీని పదవి నుంచి తొలగించే సందర్భంలో పాటించాలి. అధికరణ 124(4) ప్రకారం 'దుష్ప్రవర్తన, అసమర్థత' అనే కారణాలు కాకుండా మరే కారణంతోనూ సీఈసీని తొలగించడానికి వీలు లేదు. సీఈసీ అభిశంసనకు 'నేరపూరిత స్వభావాన్ని' నిరూపించాల్సిన అవసరం లేదు. అయితే దుష్ప్రవర్తన, అసమర్థత అనేవి సాధారణ పొరపాటుకు, సదుద్దేశంతో పాల్పడిన తప్పుకు వర్తించవు. మరింత స్పష్టంగా చెప్పాలంటే సీఈసీ లాంటి అత్యున్నత పదవికి సంబంధించిన ప్రాథమిక బాధ్యతలను ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘిస్తూ తీవ్ర అక్రమాలకు పాల్పడిన సందర్భాలలో మాత్రమే అభిశంసన ప్రక్రియ చేపట్టాలి.

ప్రజాస్వామ్యంలో ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగేందుకు ఎన్నికల సంఘం పూర్తి బాధ్యత వహించాలని, ఇందుకు ఆ రాజ్యాంగ సంస్థ అధికారంలో ఉన్నవారి ప్రభావాలు, ఒత్తిళ్లకు లోనుకాకుండా స్వతంత్రంగా పనిచేయాలని అనూప్‌బరన్‌వాల్ కేసులో సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన బెంగళూరు న్యాయ ప్రవర్తనా నియమాలను కూడా మనం పరిగణనలోకి తీసుకోవల్సిన అవసరమున్నది. అవి: స్వతంత్రత, నిష్పాక్షికత, నిజాయితీ, సముచిత ప్రవర్తన, సామర్థ్యం, శ్రద్ధ. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు ఈ సుగుణాలు ఉన్నాయని ఎవరైనా అనగలరా? ఘోర పక్షపాతం, అనౌచిత్యం, మూకుమ్మడిగా ఓట్ల తొలగింపునకు అధికారాల దుర్వినియోగం ప్రాతిపదికన సీఈసీ అభిశంసన న్యాయబద్ధమేనని గతంలో నేను గట్టిగా వాదించాను. ఇప్పుడు సీఈసీ, ఇద్దరు ఎన్నికల కమిషనర్లకు వ్యతిరేకంగా వాదించేందుకు వారు ఉద్దేశపూర్వకంగా పాల్పడిన మరిన్ని చట్ట ఉల్లంఘనలను మనం ప్రస్తావించవచ్చు.

ఈసీఐ పత్రికా ప్రకటన మొదటి పేరాలోని 6వ అంశం ఇలా ఉంది: 'ఎన్నికల సంఘం ఇకపై తన సమస్త సమావేశాలకు ముందే సంబంధిత అధికారులు అందరికీ సమావేశ అజెండాను లిఖితపూర్వకంగా తెలియజేస్తుంది. సమావేశంలో చర్చల, నిర్ణయాల వివరాలను నమోదు చేసి వాటిని అధికారికంగా విడుదల చేస్తుంది.' విస్మయం కలిగించే విషయమిది. ఎందుకని? గత ఏడాది కాలంగా ఎన్నికల సంఘం సమావేశాలకు సంబంధించి ఎప్పుడూ ఎలాంటి అజెండాను లిఖితపూర్వకంగా తెలియజేయడం గానీ, సమావేశంలో చర్చల, నిర్ణయాల నివేదికను అందించడంగానీ జరగనే లేదన్నది ఈ ఏడాది ఏప్రిల్ 16న ఎన్నికల కమిషనర్ వివేక్ జోషీ లేవనెత్తిన అభ్యంతరాలలో ఒకటి అని ఎక్స్‌ప్రెస్ కథనం వెల్లడించిన నేపథ్యంలో పై ఉద్ఘాటనను ఎలా అర్థం చేసుకోవాలి? ఇప్పటిదాకా విధుల నిర్వహణ నిబంధనలకు అనుగుణంగా జరగలేదని ఈసీఐ స్వయంగా ఒప్పుకున్నదని మనం భావించక తప్పదు. రాజ్యాంగబద్ధ సంస్థ వ్యవహరణ తీరు ఇలా ఉండడం సమంజసమేనా?

సరే, ఆయా సమావేశాలలో చర్చల వివరాలను అధికారికంగా వెల్లడిస్తే తప్ప, ఎన్నికల సంఘం తీసుకున్న కీలక నిర్ణయాలకు, మరీ ముఖ్యంగా సర్‌కు సంబంధించిన వాటికి న్యాయబద్ధమైన ఆధారాలు లేవని మనం విశ్వసించక తప్పదు. మరింత స్పష్టంగా చెప్పాలంటే ఈసీఐ చట్టవిరుద్ధంగా వ్యవహరించింది. 'ఏకగ్రీవం'గా నిర్ణయం తీసుకుని, జారీ చేశామని ఎన్నికల కమిషనర్లు ముగ్గురూ ఇప్పుడు 'ముక్తకంఠం'తో చెబుతున్న సర్ సంబంధిత మూడు ఉత్తర్వులు చట్ట విరుద్ధమైనవే అవుతాయి. ఎన్నికల కమిషనర్లు ముగ్గురూ అప్పుడైనా, ఇప్పుడైనా ఆ ఉత్తర్వులతో ఏకీభవిస్తున్నారా లేదా అన్నది ఇక్కడ ప్రశ్నకాదు. ఆ ఉత్తర్వులను ప్రకటించి, అమలుపరచడానికి ముందే, వాటికి సంబంధించిన నిర్ణయాన్ని ముగ్గురూ కలిసికట్టుగా ప్రతిపాదించి, చర్చించి, అంగీకరించి నమోదు చేశారా అన్నదే అసలు ప్రశ్న. ఇలా జరిగినట్టు ఆధారాలు లేనందున ఎన్నికల సంఘం రాజ్యాంగ విహితంగా వ్యవహరించలేదని మనం భావించక తప్పదు. ఒక అత్యున్నత రాజ్యాంగ సంస్థ చట్టబద్ధ నిబంధనలను నిర్లక్ష్యం చేయడం గర్హనీయం కాదా?

ఈసీఐ పత్రికా ప్రకటన ఫామ్ 6లో చేసిన మార్పుల గురించి ప్రస్తావించింది. కొత్తగా ఓటర్ల నమోదు కోసం ఉపయోగించే ఫామ్ 6లో ఎలాంటి ప్రాథమిక మార్పులు చేయలేదని ఈసీఐ పేర్కొంది. అయితే ఓటుహక్కు కోసం దరఖాస్తు చేసుకున్న పౌరుడి బంధువుల వివరాలు పాత సర్‌లో ఉన్నాయో లేవో తెలుసుకునేందుకే ఒక అనుబంధ పత్రాన్ని చేర్చామని ఈసీఐ తెలిపింది. ఇంతవరకూ బాగానే ఉంది గానీ, ఈ మార్పును సుప్రీంకోర్టు సమర్థించిందని ఈసీఐ ప్రెస్‌నోట్ పేర్కొంది. న్యాయశాస్త్ర వ్యవహారాల వ్యాఖ్యాతలు పలువురు ఈ విషయంలో ఈసీఐతో ఏకీభవించలేదు. సుప్రీంకోర్టు ఆదేశాలను ఎన్నికల సంఘం తప్పుగా అన్వయించిందని న్యాయ నిపుణులు ఎత్తిచూపారు.

సర్ ప్రక్రియ అమలులో లేని సమయం (నాన్-- సర్ పీరియడ్)లో అసలు ఫామ్ 6ను ఉపయోగించాలని నిర్ణయం తీసుకున్నట్టు ఈసీఐ పత్రికా ప్రకటన పేర్కొంది. చట్టబద్ధమైన ఫామ్ 6లో చేసిన మార్పు 'అనధికారికం, చట్ట విరుద్ధం' అని ఎన్నికల కమిషనర్లు సంధూ, జోషీలు లేవనెత్తిన అభ్యంతరాలకు ప్రతిస్పందనగానే ఈ నిర్ణయం తీసుకున్నారని అనిపిస్తుంది. దీన్ని ఎలా అర్థం చేసుకోవాలి? కమిషన్ సభ్యులే ఆక్షేపించిన తరువాత కూడా ఎన్నికల సంఘం సవరించిన ఫామ్ 6ను ఇప్పటివరకు ఉపయోగించడం చట్ట ఉల్లంఘనగా అంగీకరించడమే అవుతుందని భావించక తప్పదు.

ఎన్నికల కమిషన్‌లోని ఇద్దరు సభ్యుల అభ్యంతరాలను దృష్టిలో ఉంచుకుని జుజ×చీజు వ్యవస్థ చట్టాలు, నిబంధనలకు అనుగుణంగా ఉందా లేదా అనే విషయాన్ని సమగ్రంగా పరిశీలించేందుకు ఒక నిపుణుల కమిటీ నేర్పాటు చేయాలని ఈసీఐ ప్రతిపాదించింది. దీని అర్థం.. చేసిన మరో తప్పును వారు అంగీకరించడమే. ఇది దిగ్భ్రాంతికరమైన అంగీకారం. 13 కోట్ల మందికి పైగా ఓటర్ల పేర్లను ఓటర్ జాబితాల నుంచి తొలగించేందుకు ఇప్పటివరకు ఉపయోగించిన ఆన్‌లైన్ పోర్టల్, సాఫ్ట్‌వేర్ చట్టానికి అనుగుణంగా ఉన్నవేనా అనే విషయాన్ని ఎన్నికల సంఘం ఇప్పటికీ కచ్చితంగా చెప్పలేకపోతోంది. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ కథనం ప్రకారం ఆ డిజిటల్ వ్యవస్థ చట్టానికి అనుగుణంగా లేదని ఎన్నికల కమిషనర్లు ఇరువురూ గట్టిగా భావించారు. ఓటర్ జాబితాలలో పేర్లను చేర్చుడానికి లేదా తొలగించడానికి చట్టబద్ధమైన అధికారాలు ఉన్న ఈఆర్‌ఓలతో సహా ఫీల్డ్ అధికారులకు మరిన్ని వెసులుబాట్లు కల్పిస్తామని ఈసీఐ ప్రెస్‌నోట్ హామీ ఇచ్చింది. అయితే ఈ వ్యవస్థ నుంచి తమను పక్కన పెట్టారని ఈఆర్‌ఓలు తదితరులు పదే పదే ఫిర్యాదులు చేశారన్న వాస్తవాన్ని మనం విస్మరించకూడదు. అయినా ఈసీఐ ప్రెస్‌నోట్ ప్రకారం విధుల నిర్వహణలో వారికి న్యాయబద్ధమైన పూర్తి అధికారాలు కాకుండా కొన్ని వెసులుబాట్లు మాత్రమే లభిస్తాయి!

ఎన్నికల సంఘం ప్రెస్‌నోట్‌లో లేని ఒక విషయాన్ని ప్రస్తావిస్తాను: బెంగాల్‌లో ఓటర్ జాబితాలలో తమ పేర్లను తిరిగి చేర్పించుకోవడంలో సఫలమైన 16లక్షల మంది ఓటర్లకు వ్యతిరేకంగా అప్పీళు దాఖలు చేసేందుకు అధికారం ఇచ్చింది ఎవరు? ఇది చట్ట ఉల్లంఘన అనడంలో ఎవరికీ రవ్వంత సందేహం కూడా ఉండదు. కనుకనే కాబోలు, ఈ అంశాన్ని పత్రికా ప్రకటనలో ప్రస్తావించడం తమకు మరింత కళంకం తెచ్చుకోవడమేనని ఎన్నికల సంఘం భావించి ఉంటుంది.

ప్రజా ప్రాతినిధ్య చట్టం--1950లోని సెక్షన్ 32(1)ని మనం తెలుసుకోవల్సిన అవసరమున్నది. ఓటర్ జాబితాలను రూపొందించే విధులలో పాల్గొనే ఏ ఎన్నికల అధికారి అయినా తగిన కారణం లేకుండా తన విధ్యుక్తధర్మ నిర్వహణలో తప్పు చేయడం, లోపభూయిష్ఠంగా బాధ్యతలు నిర్వహించడం నేరం కిందకు వస్తుందని ఆ సెక్షన్ స్పష్టం చేసింది. ఈ దృష్ట్యా ఎన్నికల సంఘం మొత్తం --ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇద్దరు ఎన్నికల కమిషనర్లు-- గా అటువంటి నేరానికి పాల్పడలేదా అని మీరు ప్రశ్నించుకోవాలి.

## కరువు మండలాల గుర్తింపులో రెవెన్యూ అధికారులతో సమన్వయం చేయాలి

మొదటి పేజీ తరువాయి

**వర్షాభావ పరిస్థితులపై రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకొని, కరువు మండలాల ప్రతిపాదనలకు అవసరమైన సమాచారాన్ని అందించాలి: మంత్రి తుమ్మలలి**

**ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో మద్దతు ధర ప్రకటించిన పంటలన్నింటినీ మద్దతు ధరకు 100 శాతం కేంద్రం కొనుగోలు చేయాలి**

**ప్రకటించిన మద్దతు ధర ప్రతి రైతుకు అందేలా కేంద్రం చిత్తశుద్ధి చూపించాలి: మంత్రి తుమ్మల**

రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న ప్రాంతాలను గుర్తించి, రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకొని మండలం యూనిట్‌గా కరువు మండలాల ప్రతిపాదనలకు డిపార్ట్ మెంట్ సేకరించిన సమాచారాన్ని వారికి అందచేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. కేంద్ర వ్యవసాయ శాఖ రూపొందించిన కరువు నిర్వహణ మార్గదర్శకాల ప్రకారం కేవలం వర్షపాతం లోటును మాత్రమే పరిగణనలోకి తీసుకోకుండా, వర్షపాతం వ్యత్యాసం, ఎస్పీఐ
పొడి కాలం, విత్తిన విస్తీర్ణం, ఎన్డీవీ /ఎన్డీడబ్ల్యూవీ , వీసీఐ , నేల తేమ, రిజర్వాయర్ నిల్వలు, భూగర్భజల పరిస్థితులు, ప్రవాహ జలాలు, పశుగ్రాసం, తాగునీరు, ఉపాధి, వలసలు తదితర అంశాలను సమగ్రంగా పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని, దీనికి గాను వ్యవసాయశాఖ ద్వారా అందించాల్సిన నివేదికలను వారికి ఇవ్వాల్సిందిగా మంత్రి ఆదేశించారు. కరువు తీవ్రతను బహుళ సూచికల ఆధారంగా అంచనా వేసి, అవసరమైన చోట క్షేత్రస్థాయి పరిశీలనతో పంట నష్టాన్ని నిర్ధారించాలని పేర్కొన్నారు.

సాధారణ వర్షపాతంతో పోలిస్తే 20 నుంచి 59 శాతం లోటు ఉంటే లోటు వర్షపాతంగా, 60 నుంచి 99 శాతం లోటు ఉంటే భారీ లోటుగా, వర్షం పూర్తిగా లేకపోతే అత్యంత తీవ్రమైన పరిస్థితిగా పరిగణించాలని కరువు నిర్వహణ మార్గదర్శకాలు పేర్కొంటున్నాయి. అదే విధంగా, సాగు విస్తీర్ణం సాధారణంతో పోలిస్తే 85 శాతం కంటే తక్కువగా ఉండటం కరువు పరిస్థితికి, 75 శాతం లేదా అంతకంటే తక్కువగా ఉండటం తీవ్రమైన కరువు పరిస్థితికి సూచికగా పరిగణించాలని పేర్కొన్నట్లు మంత్రి తెలిపారు.

మద్దతు ధర ప్రకటించిన పంటలన్నింటినీ 100 శాతం కొనుగోలు చేయాలి -- కేంద్రానికి మంత్రి తుమ్మల సూచన

మద్ధతు ధర ప్రకటించడంతో కేంద్రం బాధ్యత అయిపోదని, ఆ మద్ధతు ధర ప్రతి రైతుకు అందేలా చూడటం కూడా కేంద్ర ప్రభుత్వం యొక్క బాధ్యతే అని మంత్రి తుమ్మల అన్నారు. నిన్న కేంద్ర కేబినెట్ రబీ మార్కెటింగ్ సీజన్ 2027-28కు సంబంధించి కనీస మద్దతు ధరలను పెంచింది. ఇందులో కుసుమ పంటకు క్వింటాల్‌కు రూ.675, రేప్‌సీడ్--ఆవాలకు రూ.413, మసూర్‌కు రూ.390, బార్లీకి రూ.136, శనగకు రూ.83, గోధుమకు రూ.25 చొప్పున పెంపు ప్రకటించింది.

ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం పిఎస్ఎస్ లో ఆయా రాష్ట్రాలలో సాగవుతున్న పప్పుధాన్యాలు, నూనెగింజల మొత్తం ఉత్పత్తిలో నాఫెడ్ ద్వారా కేవలం 25 శాతం మాత్రమే సేకరిస్తుందని, అలా కాకుండా ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితులు, వాతావరణ మార్పుల నేపథ్యంలో మద్దతు ధర ప్రకటించిన పంటలన్నింటినీ మద్దతు ధరకు కేంద్ర ప్రభుత్వం 100 శాతం కొనుగోలు చేయాలని మంత్రి తుమ్మల సూచించారు. మద్దతు ధర ప్రకటించడం మాత్రమే కాకుండా, రైతు పండించిన పంటను ఆ ధరకు విక్రయించుకునే అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రతి రైతుకు అందేలా చిత్తశుద్ధితో కేంద్రం చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల కోరారు. ప్రకటించిన మద్ధతు ధరకు 100 శాతం పంటల సేకరణ జరిగినప్పుడే రైతులకు కలుగుతుందని ఆయన అన్నారు.

ఈ సమావేశంలో వ్యవసాయశాఖ సెక్రటరీ సురేంద్ర మోహన్, మార్కెటింగ్ ఎండి రాహుల్ రాజ్ హార్టికల్చర్ ఎండి యాస్మిన్ బాషా పాల్గొన్నారు.

## ఖైరతాబాద్ ఉపఎన్నికపై విజయారెడ్డి పిటిషన్..

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: ఖైరతాబాద్ ఉప ఎన్నిక అంశంలో మాజీ మంత్రి పీజేఆర్ కుమార్తె విజయారెడ్డి దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు లో విచారణ జరిగింది. అఫిడవిట్ దాఖలు చేయాలని ప్రతివాదులను ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. ఖైరతాబాద్ ఉప ఎన్నికకు నోటిఫికేషన్ ఇవ్వకుండా ఎన్నికల సంఘాన్ని ఆదేశించాలంటూ విజయారెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. దానం నాగేందర్ ఎన్నికపై 2024లో పిటిషన్ వేశామని కోర్టుకు తెలిపారు. అఫిడవిట్‌లో దానం తప్పుడు సమాచారం ఇచ్చారని.. ఆ పిటిషన్ ప్రస్తుతం విచారణ దశలో ఉందని విజయారెడ్డి తరపు న్యాయవాది చెప్పారు. గతంలో వేసిన పిటిషన్‌పై తీర్పు వచ్చే వరకు ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వకుండా ఆదేశించాలని విజయారెడ్డి కోరారు.

## వృద్ధుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉంది

మొదటి పేజీ తరువాయి

ఫిర్యాదుల పరిష్కారాన్ని జిల్లా స్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం రవీంద్రభారతిలో రవీంద్ర భారతిలో తెలంగాణ ప్రభుత్వం దివ్యాంగులు, వయో వృద్ధులు ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రాష్ట్రస్థాయి కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ముఖ్య అతిథిగా అలాగే సహచర
బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ, ఐక్యరాజ్యసమితి 1990 డిసెంబర్ 14న తీర్మానం 45/106 ద్వారా అక్టోబర్ 1ను అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవంగా ప్రకటించిందని గుర్తు చేశారు. వృద్ధుల సేవలను గుర్తించడం, వారి జీవనాన్ని ప్రభావితం చేస్తున్న సమస్యలపై సమాజంలో అవగాహన కల్పించడం ఈ దినోత్సవ ప్రధాన ఉద్దేశమన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో 3.53 కోట్ల జనాభాలో 32.69 లక్షల మంది వృద్ధులు ఉన్నారని, వృద్ధుల సంక్షేమంపై అవగాహన పెంచేందుకు రాష్ట్రవ్యాప్తంగా సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 1 వరకు వారోత్సవాలు నిర్వహించారని, ఇందులో భాగంగా జిల్లాల వారీగా వివిధ అవగాహన, వైద్య, సామాజిక కార్యక్రమాలు చేపట్టారని మంత్రి తెలిపారు

తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయకుండా పిల్లల్లో బాధ్యత పెంపొందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని మంత్రి తెలిపారు. తల్లిదండ్రుల పోషణ, సంరక్షణకు సంబంధించిన చట్టపరమైన నిబంధనలను సమర్థంగా అమలు చేస్తూ వృద్ధులకు ఆర్థిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

30 డే కేర్ కేంద్రాల్లో ఉచిత సేవలులి

వృద్ధుల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రవ్యాప్తంగా 30 డే కేర్ కేంద్రాలను ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు.ఆయా కేంద్రాల్లో పౌష్టికాహారం, వైద్య సేవలు, ఆటలు, వినోద కార్యక్రమాలను ఉచితంగా అందిస్తున్నారనీ వివరించారు. వృద్ధుల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు నిర్వహణ ట్రిబ్యునళ్లలో కేసుల దాఖలు ప్రక్రియను సులభతరం చేశారు. గత ఏడాది నిర్వహణ ట్రిబ్యునళ్లలో 2,505 భరణం కేసులు దాఖలు కాగా 1,346 కేసులు పరిష్కారమయ్యాయన్నారు. అప్పిలేట్ ట్రిబ్యునల్‌లో దాఖలైన 409 అప్పీళ్లలో 234 పరిష్కరించారనీ తెలిపారు.

తల్లిదండ్రులను నిరాదరించిన పిల్లల నుంచి ఆస్తిని తిరిగి తల్లిదండ్రుల పేరున బదలాయించేందుకు కలెక్టర్ల ఆధ్వర్యంలోని అథారిటీల వద్ద 209 కేసులు నమోదుకాగా 135 పరిష్కరించారనీ అప్పిలేట్ అథారిటీ వద్ద నమోదైన 18 అప్పీళ్లలో 15 పరిష్కరించడం జరిగిందని వివరించారు

**14567కు ఫోన్ చేస్తే చేయూత**

వృద్ధులకు అత్యవసర సమయంలో సహాయం అందించేందుకు 14567 టోల్‌ఫ్రీ ఎల్డర్ లైన్

## ఫ్లైదుబాయ్ ఘటన.. గొడ్డలితో దాడి చేశాడా?

మొదటి పేజీ తరువాయి

ఫ్లైదుబాయ్ విమానం కాక్‌పిట్‌లో భారత పైలట్ స్మిత్ మచ్చర్‌పై కో-పైలట్ దాడి చేసిన ఘటనలో అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోంది. పైలట్‌పై దాడికి కత్తిని వాడినట్లు తొలుత కథనాలు వచ్చాయి. దీంతో పదునైన ఆయుధం కాక్‌పిట్‌లోకి ఎలా వచ్చిందనే ప్రశ్నలు తలెత్తాయి. ఈ నేపథ్యంలో దర్యాప్తు చేస్తున్న అధికారులు.. దాడికి కత్తి ఉపయోగించలేదని, క్రాష్ యాక్స్‌ను వాడి ఉంటాడని భావిస్తున్నారు.

పైలట్‌పై దాడి చేసేందుకు కో-పైలట్ బయట నుంచి ఎలాంటి ఆయుధం తేలేదని దర్యాప్తు అధికారులు ప్రాథమికంగా నిర్ధరించారు. కాక్‌పిట్‌లో ఉండే గొడ్డలి మాదిరి పదునైన పరికరంతోనే దాడి చేసినట్లు భావిస్తున్నారు. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు కూడా ఇదే విషయాన్ని ప్రస్తావించారు.

కాక్‌పిట్‌లో ఎందుకు ఉంది?

అంతర్జాతీయ విమానయాన నిబంధనల ప్రకారం.. ఈ క్రాష్ యాక్స్ (ఎ్తీుంష్ట్ర ఖఇవ శీతీ టఱతీవ ఖఇవ) పరికరాన్ని విమాన తయారీ సమయంలో ఫ్యాక్టరీలోనే అమర్చుతారు. అత్యవసర భద్రతా పరికరాల్లో ఒకటైన దీనిని ప్రతి వాణిజ్య విమానంలో తప్పనిసరిగా ఉంచుతారు. విమానం కూలిపోయిన సందర్భాల్లో లేదా ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో తలుపులు జామ్ అయినప్పుడు.. అత్యవసర మార్గం ఏర్పాటు చేసేందుకు దీనిని ఉపయోగిస్తారు. ప్రయాణికులకు కాకుండా పైలట్లు, సిబ్బందికి మాత్రమే అందుబాటులో ఉండేలా భద్రపరుస్తారు. గతంలో దీనిని మెయిన్ క్యాబిన్‌లోనే ఉంచేవారు. కానీ, అమెరికాలో 9/11 ఉగ్రదాడి తర్వాత (ప్రయాణికులకు అందుబాటులో ఉండకుండా) నుంచి భద్రతా కారణాల దృష్ట్యా కాక్‌పిట్‌లోకి మార్చారు.

## 9/11 తరహా మారణహోమాన్ని భారతీయుడు నివారించాడు: మోదీ

మొదటి పేజీ తరువాయి

ఆయన ధైర్యం, నిస్వార్థ సేవ.. స్పైస్‌జెట్‌లో మేము అమూల్యంగా భావించే విలువలకు నిజమైన ప్రతిరూపం. ఆయన త్వరగా కోలుకోవాలని మేం కోరుకుంటున్నాం. కెప్టెన్.. మీరు మా అందరికీ హీరో" అని ఎయిర్‌లైన్ కొనియాడింది.

## ఆస్తులపై విచారణకు సిద్ధమా?

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: సిరిసిల్లలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తాతల కాలం నుంచి మా ఆస్తులు, మీ ఆస్తులపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణకు సిద్ధమా? అని కేటీఆర్ సవాల్ విసిరారు. సీఎం రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే విచారణకు రావాలని డిమాండ్ చేశారు. తమది తప్పని తేలితే ఏ శిక్షకైనా సిద్ధమేనని స్పష్టం చేశారు.

"నా బండారం బయటపెడతానని రేవంత్‌రెడ్డి నిన్న సిరిసిల్ల వెళ్లారు. శత్రుదేశంపై దండయాత్రకు వెళ్లినట్టు కాంగ్రెస్ నేతలు వెళ్లారు. అంతమంది పోలీసులు ఎందుకు.. అరెస్టులు ఎందుకు? నిన్న సీఎం సభలో పోలీసులు తప్ప ఎవరూ లేరు. మా తాతకు వందల ఎకరాలు ఉండేవి. కేసీఆర్ ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రి, కేంద్రమంత్రి, డిప్యూటీ స్పీకర్‌గా పనిచేశారు. అమెరికాలో ఆరేళ్లు ఉద్యోగం చేశాను.. ఎంతో కొంత సంపాదించా. ఆ డబ్బులతో 2006లో ఒక హోటల్ పెట్టాను. నాడు ఒక హోటల్ పెడితే.. ఇప్పుడు మూడు హోటళ్లు అయ్యాయి. నేను రాజకీయాల్లో లేకపోయుంటే.. పది హోటళ్లు చేసేవాడిని. నా హోటళ్లకు రేవంత్‌రెడ్డి నిన్న ఫ్రీ పబ్లిసిటీ ఇచ్చారు. అమెరికాలో ఎవరి పనులు వారే చేసుకుంటారు. బాత్‌రూమ్‌లు కడుక్కుంటే తప్పా? నేను అఫిడవిట్‌లో పెట్టిన సమాచారాన్నే.. నిన్న రేవంత్‌రెడ్డి చెప్పారు. మా నాన్న చదివించారు.. చదువుకున్నా.. రేవంత్‌రెడ్డికి చదువు రాలేదు. ఎవరైనా డిగ్రీ మూడేళ్లు చదువుతారు.. రేవంత్‌రెడ్డి 8 ఏళ్లు చదివారు" అని కేటీఆర్ ఎద్దేవా చేశారు.

## కృతజ్ఞత సభకు హాజరుకావాల్సిందిగా జగ్గారెడ్డి ని ఆహ్వానించిన గ్రామపాలనాధికారులు...

అక్టోబర్ 02 (సందేశం టైమ్స్ స్టేట్ కోఆర్డినేటర్ బి.సంగమేశ్వర్)



గ్రామ పాలన అధికారులుగా నియామకం జరిగి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా రేపు సంగారెడ్డి లో నిర్వహిస్తున్న కృతజ్ఞత సభ కు హాజరుకావాలని జిపివో ల సంఘం నాయకులు జగ్గారెడ్డి ని అహ్వానించారు.గురువారం ఐబీ గెస్ట్ హౌస్ లో కలిసి ఈ మేరకు ఆహ్వానం పలికారు. గత ప్రభుత్వం లో విఆర్వో వ్యవస్థ ను చిన్నా భిన్నం చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం లో తిరిగి తమ స్వంత శాఖలకు వచ్చామని జగ్గారెడ్డి కి వివరించారు. ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞత తెలియజేస్తూ సభ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా జిపివో ల కు జగ్గారెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిపివో ల సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, సహాయ కార్యదర్శి , సుజాత లు , నాయకులు బొంగుల రవి, కూన సంతోష్ , మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హఫీజ్, టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్ లు పాల్గొన్నారు

జాతీయ తెలుగు దినపత్రిక
సందేశం టైమ్స్
02-10-2026

# జర్నలిస్ట్ లు సమస్యల పరిష్కారానికి జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులు తరలిరావాలి

**టి యు డబ్ల్యూ జె ఐజెయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాస్ రావు**

**సందేశం టైమ్స్ సూర్యాపేట జిల్లా**
దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐ జే యు) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం చేపట్టే ధర్నా కార్యక్రమానికి అధిక సంఖ్యలో జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులు హాజరై జయప్రదం చేయాలని టియు డబ్ల్యూ జె, ఐజెయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాస్ రావు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో గురువారం టి యు డబ్ల్యూ జె ఐజెయు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికై గాంధీ జయంతి సందర్భంగా ఎంజి రోడ్ లోని మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన అనంతరం కొత్త బస్టాండ్ వద్ద వద్ద ధర్నా కార్యక్రమం ఉంటుందని తెలిపారు. తదుపరి సూర్యాపేట జిల్లా కలెక్టర్కు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వానికి ప్రజల మధ్య వారధిగా ఉంటూ, అక్షరమే ఆయుధంగా జీవనాన్ని కొనసాగిస్తున్న జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వహిస్తున్నాయని ఆరోపించారు.



వృత్తిపై ఆధారపడి జీవనాన్ని కొనసాగిస్తున్న జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, బస్సు పాస్ లో రాయితీలో కూడా కూడా వన్ బై థర్డ్ కాకుండా 50% బస్సు చార్జీలు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంటరీ వ్యవస్థలో ఫోర్త్ ఎస్టేట్ వ్యవస్థగా పరిగణించే జర్నలిజం రంగానికి రక్షణ లేకుండా పోయిందని, జర్నలిస్టుల హక్కుల రక్షణకై జర్నలిస్టులపై దాడులు నియంత్రించే విధంగా ప్రత్యేక చట్టం తీసుకొచ్చే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్,(టి యు డబ్ల్యూ జే ఐజెయు ) సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ బంటు కృష్ణ, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి బత్తుల మల్లికార్జున్, సీనియర్ జర్నలిస్ట్ లు సుంకర బోయిన వెంకటయ్య, కందుకూరి యాదగిరి, శిగ సురేష్, ఏబీఎన్ మల్లేష్, షేక్ రషీద్, గుడిపూడి రామకృష్ణ, కందుల నాగరాజు, ఉయ్యాల నరసయ్య, మాదగోని వేణు, పల్లె మణి బాబు, బిగ్ టీవీ రామకృష్ణ, కొండ్లె కృష్ణయ్య, తండు వెంకన్న, ఏబీఎన్ మల్లేష్, మహా న్యూస్ సురేందర్, దుర్గం బాలు, జహీర్, యో యో టివి శంకర్, వల్దాస్ శంకర్, పాషా, తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యానికి సీఎంఆర్ఎఫ్ కొండంత అండ.. ఉపసర్పంచ్

**సిద్దిపేట సందేశం టైమ్స్ అక్టోబర్ 02 సిద్దిపేట జిల్లా,**
అక్బర్ పేట భూంపల్లి మండలం, చిట్టాపూర్ గ్రామానికి చెందిన మంతురి లక్ష్మి, ఆమె భర్త మల్లయ్య వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం నుండి మంజూరైన రూ. 21 వేల చెక్కును గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఉపసర్పంచ్ ధర్నోళ్ల యాదగిరి అందజేయగా, పేద ప్రజల ఆరోగ్య భద్రతకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కొండంత అండగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రెడ్డి బాల్ నరసింహులు, ముఖ్య నాయకులు రెడ్డి రమేష్, తీగల స్వామి, రెడ్డి రవి, మంగళి మురళి తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు నాణ్యమైన విద్యతో పాటు సృజనాత్మక వాతావరణం ఎంతో అవసరం...

**అక్టోబర్ 02 సందేశం టైమ్స్ స్టేట్ కోఆర్డినేటర్ బి.సంగమేశ్వర్)**




జేపీ కాలనీలో గత ఆదివారం నూతనంగా ఏర్పాటు చేసిన పోస్టర్ కిడ్స్ ప్లే స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వీణ= ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ అనివార్య కారణాలవల్ల హాజరు కాలేకపోయానని గురువారం హాజరై స్కూల్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్నారులకు పుస్తకాల ద్వారా విద్యను అందించడంతో పాటు ఆటలు, సృజనాత్మక కార్యక్రమాలు, ఆహ్లాదకరమైన వాతావరణం ద్వారా వారి ప్రతిభను వెలికితీయాలని సూచించారు. చిన్నారుల్లో ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత, సామాజిక నైపుణ్యాలు పెంపొందించే దిశగా పోస్టర్ కిడ్స్ ప్లే స్కూల్ మరింత అభివృద్ధి చెంది, మంచి పేరు సంపాదించుకోవాలని ఆకాంక్షించారు.

# వైద్య సంస్థల్లో భద్రతా నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలి

**రోగుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి: జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**

**మెదక్ అక్టోబర్ 02: టసందేశం టైమ్స్**
జిల్లాలోనిప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు, వైద్యసంస్థలు వైద్య సంస్థల చట్టం నిబంధనలను కచ్చితంగా అమలు చేసేలా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ క్యాంప్ ఆఫీస్ నుంచి గూగుల్ మీట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ మాట్లాడుతూ. ఆసుపత్రుల్లో రోగుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ, అగ్ని ప్రమాదాలు,విద్యుత్ప్రమాదాలుతదితరఅవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. వైద్య సంస్థల చట్టం అమలు, అగ్ని ప్రమాదాల నివారణ, రోగులనుభద్రతఉంచాలన్నారు. నివాస అవసరాల కోసంనిర్మించినభవనాల్లోనిర్వహిస్తున్నఆసుపత్రులను ప్రత్యేకంగా పరిశీలించి, ఆసుపత్రుల నిర్వహణకు అవసరమైన భద్రతా ప్రమాణాలు, అగ్ని ప్రమాదాల నివారణ ఏర్పాట్లు, అత్యవసర





సేవలు, విద్యుత్ భద్రత తదితర సదుపాయాలు నిబంధనలమేరకుఉన్నాయా లేదా నిర్ధారించాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులు, వారి బంధువులు, ఆసుపత్రి సిబ్బందిని తక్షణమే సురక్షితప్రాంతాలకుతరలించేందుకుతగినఏర్పాట్లుతప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా అగ్ని ప్రమాద సమయంలో పొగ వ్యాప్తి వల్ల ప్రమాద తీవ్రత పెరిగే అవకాశం ఉన్నందున, ప్రత్యామ్నాయ మార్గాలు, అత్యవసర మెట్ల మార్గాలు అందుబాటులో ఉండేలాచర్యలుతీసుకోవాలని సూచించారు. ప్రతి ఆసుపత్రిలో అగ్ని మాపక పరికరాలు, హెచ్చరిక వ్యవస్థలు, విద్యుత్ భద్రతా ఏర్పాట్లు తదితరాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని, లోపాలు గుర్తించినవెంటనేనరిచేయుంచాలని ఆదేశించారు. ఆసుపత్రి సిబ్బందికి అత్యవసర పరిస్థితుల్లో రోగులను సురక్షితంగా తరలించేవిధానంపైక్రమంతప్పకుండాశిక్షణఅందించాలని సూచించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు, వైద్య సంస్థలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో తనిఖీ చేసి, నిబంధనల అమలుపై సమగ్రనివేదికసమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రోగుల ప్రాణ భద్రత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యానికి తావు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి జ్ఞానేశ్వర్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన సర్పంచ్



సిద్దిపేట జిల్లాలోని లకూడారం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సర్పంచ్ చింతల శిల్పా నర్సిములు, చైర్మన్ ఎండీ సమీనా గురువారం సందర్శించారు. బాలికలకు శానిటరీ ప్యాడ్స్ వినియోగం, వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు. పాఠశాలలో ఆహార నాణ్యతను తనిఖీ చేసి, బాలికల సమస్యలను విని, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని సర్పంచ్ తెలిపారు. బాలికల ఆరోగ్యం, పరిశుభ్రత, భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ అవగాహన కార్యక్రమాలు కొనసాగుతాయని ఆమె పేర్కొన్నారు.ది

# రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల పథకం లక్ష్యాలను పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల పథకం లక్ష్యాలను పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ అధికారులనుఆదేశించారు.**

**మెదక్ అక్టోబర్ 02: టసందేశం టైమ్స్ఊ మెదక్ ప్రతినిధి**
గురువారం కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ నుంచి గృహ నిర్మాణ శాఖ, రెవెన్యూ శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులతో గూగుల్ మీట్సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ రెండవ విడతలో ఇంకా మిగిలి ఉన్నఅర్హతగలఇందిరమ్మగృహనిర్మాణాలలో సరైన లబ్ధిదారులను గుర్తించి, లబ్ధిదారుల దరఖాస్తులను వెరిఫికేషన్ చేయాలన్నారు. మొదటి విడతలోమంజూరైనిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేసిలబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేసుకునేవిధంగాసంబంధిత ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో చర్యలుచేపట్టాలన్నారుప్రతి నియోజవర్గానికి 1500 ఇందిరమ్మఇండ్లుమంజూరైనట్లుతెలిపారు. క్షేత్రస్థాయిలో గుడిసెలు, రేకుల ఇండ్లు,మట్టితో ఉన్న వారిని గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యేలా చూడాలన్నారు. రెండో విడత ఇందిరమ్మ ఇండ్లలబ్ధిదారులగుర్తింపులో గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేదలు గృహరహిత కుటుంబాలు అత్యంత వెనుకబడిన వర్గాలకు ప్రాధాన్యంఇవ్వడంజరిగిందన్నారు. రెండో విడతలో ఇంకామిగిలిఉన్నఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా వివరాలను అందించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం లక్ష్యాలను సకాలంలో సాధించేందుకు క్షేత్రస్థాయి అధికారులు అప్రమత్తంగాపనిచేయాలని కలెక్టర్స్పష్టంచేశారు. నిరుపేదలసొంతింటికలను సాకారం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమనితెలిపారు.

పథకంఅమలులోపారదర్శకత వేగం సమర్థతకు ప్రాధాన్యత ఇస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ



ప్రయోజనం అందేలా అధికారులు సమన్వయంతోపనిచేయాలని సూచించారు. మండలాల వారీగా అందిన ప్రతి దరఖాస్తును నిశితంగా పరిశీలించి ఫీల్డ్ వెరిఫికేషన్ వేగంగాపూర్తిచేయాలన్నారు. గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేదలు గృహరహిత కుటుంబాలు అత్యంత వెనుకబడిన వర్గాలకు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ మాణిక్యం,జెడ్పి సీఈఓ ఎల్లయ్యడిఆర్డిఓపిడిశ్రీనివాసరావు,తాహాసిల్దార్లు, హౌసింగ్ ఏ ఈ, డి ఈ లు తదితరులు పాల్గొన్నారు.

# కేరూర్‌లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**వట్పల్లి , అక్టోబర్ 2 సందేశం టైమ్స్ ప్రతినిధి:**



ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు కేరూర్ గ్రామానికి చెందిన చిన్నపట్ల శ్రీలత, వడ్ల మల్లేశం, తలారి శ్రీజలకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను గ్రామ సర్పంచ్ కార్తీక్ గౌడ్ గురువారం అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కృష్ణ గౌడ్, ఉప సర్పంచ్ రాములు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
సందేశం టైమ్స్
02-10-2026

# మెదక్ అభివృద్ధికి కొత్త దిశ.. ప్రజల కలలను సాకారం చేయడమే లక్ష్యం: ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు

**మెదక్ అక్టోబర్ 02: టసందేశం టైమ్స్టఊ మెదక్ ప్రతినిధి:**

అభివృద్ధికాగితాలపై కాదు.ప్రతి రోడ్డులోప్రతి కూడలిలోకనిపించాలిఎమ్మెల్యే రోహిత్ రావుమెదక్‌కు కొత్తరూపం .ఆధునికమౌలికవసతులతోమోడల్నియోజకవర్గంగాతీర్చిదిద్దుతాం:ఎమ్మెల్యేప్రజలనమ్మకాన్నినిలబెట్టుకుంటాంమెదక్ అభివృద్ధి ప్రయాణం ఆగదు: డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావుమెదక్: మెదక్ పట్టణఅభివృద్ధికిచేపడుతున్న కార్యక్రమాలు కేవలం శంకుస్థాపనలకే పరిమితం కాకుండా, ప్రజల జీవన ప్రమాణాలనుమెరుగుపరిచేలా పనులు ముందుకు తీసుకెళ్తామని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్రావుఅన్నారు.మెదక్ పట్టణంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఏళ్లుగా ప్రజలు కోరుకుంటున్న మౌలిక వసతులు, రహదారులు, డ్రైనేజీ, ప్రధాన కూడళ్ల అభివృద్ధి, సుందరీకరణ పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.మెదక్ ప్రజలు అభివృద్ధి అంటే ఏమిటో కళ్లారా చూడాలి. అభివృద్ధి కాగితాలపై ఉండకూడదు.. అది రోడ్లపై కనిపించాలి, డ్రైనేజీ వ్యవస్థలో కనిపించాలి, ప్రధాన కూడళ్ల రూపంలో కనిపించాలి, ప్రజలకు అందుతున్న మౌలిక వసతుల్లో కనిపించాలి. అదే మా లక్ష్యం అని రోహిత్ రావు అన్నారు.మెదక్ పట్టణానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడానికి ప్రధాన కూడళ్ల అభివృద్ధి, సుందరీకరణతో పాటు ప్రముఖుల విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఛత్రపతి శివాజీ మహారాజ్, డాక్టర్



బి.ఆర్. అంబేద్కర్, మేజర్ ధ్యాన్‌చంద్ వంటి మహనీయుల స్ఫూర్తిని భావితరాలకు అందించేలా ఈఅభివృద్ధికార్యక్రమాలను చేపడుతున్నామని పేర్కొన్నారు.విగ్రహాలు ఏర్పాటు చేయడం మాత్రమే మా ఉద్దేశం కాదు. ఆయా మహనీయుల ఆలోచనలు, సేవలు, త్యాగాలు, స్ఫూర్తి ప్రజలకు మరియు భావితరాలకు గుర్తుండేలా ఈ ప్రాంతాలను అభివృద్ధి చేయాలన్నదే మా ఆలోచన అని ఎమ్మెల్యే తెలిపారు.మెదక్ పట్టణంతో పాటు రామాయంపేట ప్రాంత అభివృద్ధికి కూడా ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, పట్టణాల్లో రహదారులు, డ్రైనేజీ, జంక్షన్లు, సుందరీకరణ, ఇతర మౌలిక వసతులను దశలవారీగా అభివృద్ధి చేస్తామని చెప్పారు.ప్రజలు మాపై పెట్టుకున్ననమ్మకాన్ని నిలబెట్టుకోవడం మా బాధ్యత. ప్రతి వార్డులో ప్రజలకు అవసరమైన పనులను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తాం. ఒక్కో సమస్యకు పరిష్కారం చూపుతూ, ఒక్కో ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తూ ముందుకు సాగుతాంఅని రోహిత్ రావు స్పష్టం చేశారు.మెదక్‌ను కేవలం ఒక సాధారణ పట్టణంగా కాకుండా అందమైన, ఆధునిక,



సౌకర్యవంతమైన మోడల్ పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలనుకొనసాగిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.మెదక్‌కు కొత్త రూపం తీసుకురావాలి.పట్టణంలోకి వచ్చే ప్రతి ఒక్కరికీ అభివృద్ధి స్పష్టంగా కనిపించేలా చేయాలి. ప్రజలుఎన్నోసంవత్సరాలుగా ఎదురుచూస్తున్న మార్పు ఇప్పుడు ఒక్కొక్కటిగా ఆచరణలోకి వస్తోంది. ఈ అభివృద్ధి ప్రయాణం ఇక్కడితో ఆగదు.మెదక్‌ను మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దే వరకు కొనసాగుతుంది" అని ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు, తో పాటు మెదక్ మున్సిపల్ చైర్‌పర్సన్ కానుగు రాధిక భూపతి రాజ్, వైస్ చైర్మన్ డి. నరేష్ గౌడ్, మున్సిపల్ అధికారులు,వార్డుకౌన్సిలర్స్,కోఆప్షన్సభ్యులు,పల ౦వురు మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీలు,టౌన్ అధ్యక్షుడు ఎం. గంగాధర్, మైనారిటీ టౌన్ అధ్యక్షుడు మహ్మద్ ఫాజిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధుల హక్కుల పరిరక్షణకు సమష్టిగా కృషి చేయాలి

**సంగారెడ్డి, అక్టోబర్ 02సందేశం టైమ్స్ ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ టీ చంద్రశేఖర్ సంగారెడ్డి జిల్లా లో వయోవృద్ధుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా మహిళా, శిశు, వికలాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డి మహిళా ప్రాంగణంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం--2026 కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బి. సౌజన్య, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పాండు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 1 వరకు వయోవృద్ధుల స్నేహపూర్వక అవగాహన వారోత్సవాలు నిర్వహించి, వయోవృద్ధుల సంక్షేమం, హక్కులు, చట్టపరమైన రక్షణపై అవగాహన కల్పించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా బి. సౌజన్య మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వయోవృద్ధుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోందని, వారి హక్కుల పరిరక్షణతో పాటు అర్హులకు ఉచిత న్యాయ సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ మరియు సంక్షేమ చట్టం--2007పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీలు, మహిళలు, వయోవృద్ధులు, దివ్యాంగులు, సర్వీస్మెన్లు తదితర అర్హులతో పాటు నిబంధనల ప్రకారం వార్షిక ఆదాయం రూ.3 లక్షలకు మించని అర్హులైన వ్యక్తులు ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని



తెలిపారు. న్యాయపరమైన సమస్యలు ఎదురైన వారు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించి దరఖాస్తు చేసుకోవచ్చని, మండల స్థాయిలోనూ న్యాయ సేవల ద్వారా ప్రజలకు సహాయం అందించే వ్యవస్థలు ఉన్నాయని పేర్కొన్నారు. వయోవృద్ధులు ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ సంతోషంగా, ఉల్లాసంగా జీవించాలని, తమ స్వార్జిత ఆస్తుల విషయంలో అప్రమత్తంగా ఉండి చట్టపరమైన హక్కులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఆన్‌లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, గుర్తుతెలియని ఫోన్ కాల్స్‌కు స్పందించకూడదని, తెలియని లింక్‌లను క్లిక్ చేయకూడదని హెచ్చరించారు. 'డిజిటల్ అరెస్ట్' పేరుతో ఎవరైనా బెదిరిస్తే నమ్మకుండా వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 100కు, ఉచిత న్యాయ సహాయం కోసం 15100కు, వయోవృద్ధుల సమస్యలు, సహాయం కోసం ఎల్డర్ లైన్ 14567కు సంప్రదించవచ్చని తెలిపారు. వయోవృద్ధుల సంక్షేమానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఎల్లప్పుడూ తోడ్పాటును అందిస్తుందని అన్నారు. అదనపు కలెక్టర్ పాండు మాట్లాడుతూ వయోవృద్ధులు సమాజానికి జ్ఞాన భాండాగారాలని, వారి అనుభవాలు, జ్ఞానం సమాజానికి ఎంతో విలువైనవని తెలిపారు. వయోవృద్ధుల హక్కులు, ఆస్తుల రక్షణకు



ప్రభుత్వం తరపున అవసరమైన సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న ప్రతి ఒక్కరూ భవిష్యత్తులో వయోవృద్ధులవుతారని, అందువల్ల వయోవృద్ధుల పట్ల గౌరవం, బాధ్యత ప్రతి ఒక్కరిలో ఉండాలని అన్నారు. జిల్లా మహిళా, శిశు, వయోవృద్ధులు, వికలాంగుల సంక్షేమ అధికారిణి లలిత కుమారి మాట్లాడుతూ తమ శాఖ ఆధ్వర్యంలో వయోవృద్ధుల సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. వయోవృద్ధులకు ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే అవసరమైన సహాయం అందించడంతో పాటు పరిస్థితులను బట్టి వృద్ధాశ్రమాల్లో ఆశ్రయం కల్పించే చర్యలు తీసుకుంటామని తెలిపారు. వయోవృద్ధులపై దాడులు, వేధింపులకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మహిళా ప్రాంగణంలో త్వరలో ప్రభుత్వ వృద్ధాశ్రమం అందుబాటులోకి రానుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డీఆర్‌డీఓ సూర్యారావు, డీఎంహెచ్‌ఓ లలితాదేవి, మెప్మా పీడీ అలీమ్, సీడీపీఓలు చంద్రకళ, రత్నం, రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యురాలు జ్యోతి, ఎఫ్ఆర్ఓ సతీష్, వయోవృద్ధుల సంక్షేమ సంఘం ప్రతినిధులు డి. అశోక్, విజయరావు, వయోవృద్ధులు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల అంశంపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం

**అమరావతి, అక్టోబర్ 02 సందేశం టైమ్స్ ప్రతినిధి:**

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థలు, ఇతర కీలక విభాగాల్లో బీసీ రిజర్వేషన్ల అమలుకు సంబంధించి హైకోర్టు వెలువరించిన తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. బీసీ వర్గాల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొంటూ, హైకోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో బీసీ రిజర్వేషన్ల అమలులో ఎదురయ్యే న్యాయపరమైన అంశాలను అధిగమించేందుకు వెంటనే సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్పీ) దాఖలు చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించినట్లు ప్రభుత్వం తెలిపింది. ఈ అంశంపై సమగ్ర న్యాయ సలహాలు తీసుకుని, ప్రభుత్వం తరఫున బలమైన వాదనలను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు



# బీసీలకు కనీసం ఒక ఎమ్మెల్సీ స్థానం ఇవ్వాలి

**మెదక్ సందేశం టైమ్స్ ప్రతినిధి**



అక్టోబర్ 02 మెదక్ జిల్లా రామాయంపేటలో బీసీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు ముట్టు గంగారం గురువారం మాట్లాడుతూ 2027 మార్చిలో ఖాళీ కానున్న రెండు ఎమ్మెల్సీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులకు కేటాయిస్తే బీసీలను అవమానించినట్లేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఎమ్మెల్సీ అభ్యర్థులపై పునరాలోచించి కనీసం ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని బీసీలకు కేటాయించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ప్రశ్న రావణ్' కేసులో దర్యాప్తు గడువు మరో 30 రోజులు పొడిగింపు

**మచిలీపట్నం, అక్టోబర్ 02 సందేశం టైమ్స్ ప్రతినిధి:**



తీవ్ర సంచలనం సృష్టించిన 'ప్రశ్న రావణ్' కేసులో దర్యాప్తు గడువును మరో 30 రోజుల పాటు పొడిగిస్తూ కృష్ణా జిల్లా కోర్టు గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం (ఉపా) కింద నమోదైన ఈ కేసులో నిందితుడు రావణ్‌కు సంబంధించి చట్టబద్ధంగా నిర్దేశించిన 90 రోజుల ప్రాథమిక దర్యాప్తు గడువు రేపటితో ముగియనున్న నేపథ్యంలో, కేసుకు సంబంధించిన పూర్వాపరాలు, కీలక ఆధారాల సేకరణ ప్రక్రియ ఇంకా కొనసాగుతున్నందున దర్యాప్తును పూర్తి చేసేందుకు మరింత సమయం అవసరమని దర్యాప్తు అధికారులు కృష్ణా జిల్లా కోర్టులో ప్రత్యేక పిటిషన్ దాఖలు చేశారు. అధికారుల వాదనలను, దర్యాప్తు పురోగతిని పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం దర్యాప్తు గడువును మరో 30 రోజుల పాటు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

# పంచాయతీల్లో 'షాడో సర్పంచ్‌ల' పెత్తనానికి చెక్

**అమరావతి, అక్టోబర్ 02 సందేశం టైమ్స్ ప్రతినిధి**



అమరావతి గ్రామ పంచాయతీల్లో మహిళా ప్రజాప్రతినిధుల అధికారాలను హరిస్తూ వారి భర్తలు, ఇతర పెత్తందారులు అనధికారికంగా 'షాడో సర్పంచ్‌లు'గా వ్యవహరిస్తున్న పరిస్థితులకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. సర్పంచ్‌ల స్వయం నిర్ణయాధికారాన్ని పెంచడంతో పాటు గ్రామ పంచాయతీల్లో ప్రజాస్వామ్య పాలనను బలోపేతం చేసే లక్ష్యంతో క్రమం తప్పకుండా ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించాలని నిర్ణయించారు. గ్రామాల్లో అనధికారిక పెత్తనాన్ని నియంత్రించేందుకు ప్రతి మండలంలో ముగ్గురు సభ్యులతో ప్రత్యేక మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేసి పంచాయతీల కార్యకలాపాలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టనున్నారు. అదే విధంగా పంచాయతీలకు సంబంధించిన కార్యకలాపాలు, రికార్డుల్లో పారదర్శకత పెంచేందుకు పూర్తిస్థాయి డిజిటలైజేషన్ విధానాన్ని పకడ్బందీగా అమలు చేయాలని నిర్ణయించారు. ఈ సంస్కరణల అమలులో క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను అధిగమిస్తూ స్థానిక స్వపరిపాలన వ్యవస్థను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా చర్యలు చేపట్టనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.

# గ్రామపంచాయతీ కార్మికులకు రూ.15 లక్షల ప్రమాద బీమా

**వట్పల్లి మండల్ అక్టోబర్ 02**




వట్పల్లి మండల్ గొర్రెకల్ గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, సిబ్బందికి సర్పంచ్ ఆధ్వర్యంలో పోస్టాఫీసు ద్వారా ఒక్కొక్కరికి రూ.15 లక్షల ప్రమాద బీమా చేయించారు. గ్రామపంచాయతీ కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ బీమా సౌకర్యాన్ని కల్పించినట్లు సర్పంచ్ తెలిపారు. ప్రమాదవశాత్తు ఏదైనా అనుకోని ఘటన జరిగితే వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ఈ ప్రమాద బీమా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

# శిశు గృహ, జువైనల్ జస్టిస్ బోర్డు, సఖి కేంద్రాల సందర్శన

సంగారెడ్డి, అక్టోబర్ 02 సందేశం టైమ్స్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ టి చంద్రశేఖర్ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి. భవానిచంద్ర ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య గురువారం సంగారెడ్డిలోని శిశు గృహ, జువైనల్ జస్టిస్ బోర్డు, సఖి కేంద్రాలను సందర్శించారు. శిశు గృహంలో పిల్లల సంరక్షణ, బాగోగులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు. పిల్లలు క్రమశిక్షణతో ఉండేలా చూడడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు. సఖి కేంద్రాన్ని సందర్శించే బాధితుల సమస్యలను




సానుకూలంగా పరిష్కరించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని, భార్యాభర్తల మధ్య తలెత్తే సమస్యల విషయంలో కౌన్సిలింగ్ నిర్వహించి న్యాయపరమైన అంశాలను వివరించడంతో పాటు పరస్పర అవగాహనతో సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. జువైనల్ జస్టిస్ బోర్డులో బాలల హక్కుల పరిరక్షణ చట్టంపై అవగాహన కల్పిస్తూ, తెలిసీ తెలియక జరిగిన నేరాల నుంచి బయటపడి భవిష్యత్తులో కేసులు పునరావృతం కాకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని



సూచించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జువైనల్ జస్టిస్ బోర్డు సభ్యురాలు, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి కే. ధనలక్ష్మి పాల్గొన్నారు. న్యాయపరమైన సమస్యలు ఎదుర్కొంటున్న అర్హులైన వారికి ఉచిత న్యాయ సహాయం అందిస్తామని, అవసరమైన వారు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని లేదా న్యాయ సేవాధికార సంస్థ టోల్‌ఫ్రీ నంబర్ 15100ను సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు.

# విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ...

అక్టోబర్ 02(సందేశం టైమ్స్ స్టేట్ కోఆర్డినేటర్ బి.సంగమేశ్వర్)

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి...నారాయణఖేడ్ నియోజకవర్గం నగల్ గిద్దా మండల పరిధిలోని ఇరాక్‌పల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ కార్యక్రమం ఈరోజు నిర్వహించారు. సంగారెడ్డి అపెక్స్ శిశు రక్ష ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో, డాక్టర్ ఎం. సునీల్ గారి సహకారంతో విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్స్‌ను గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ..విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత పట్ల ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు ప్రతిరోజూ శుభ్రమైన తాగునీటిని వినియోగించేలా ప్రోత్సహించడం మంచి అలవాట్లను పెంపొందించడంలో దోహదపడుతుందని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభివృద్ధికి తోడ్పాటునందిస్తున్న సంగారెడ్డి అపెక్స్ శిశురక్ష ఆసుపత్రి యాజమాన్యానికి, డాక్టర్ ఎం. సునీల్ గారికి ఎమ్మెల్యే గారు అభినందనలు తెలిపారు. విద్యార్థులకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలకు ఖాదిరాబాద్ విద్యార్థుల ఎంపిక

సంగారెడ్డి అక్టోబర్ 2: సందేశం టైమ్స్

స్థానిక సంగారెడ్డి అంబేద్కర్ స్టేడియంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జీఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి కుస్తీ (రెజ్లింగ్) పోటీలలో ఖాదిరాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. అండర్-17 విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పతకాల పంట పండించారు ఈ పోటీలలో పాఠశాలకు చెందిన జి. ఆంజనేయులు, పి. అభిలాష్‌లు అద్భుతమైన ప్రదర్శనతో స్వర్ణ పతకాలు (గోల్డ్ మెడల్స్) సాధించారు. అలాగే జి. నాగరాజు, ఎం. హరీష్, జి. చరణ్ రాజ్, ఎండి. హైమద్‌లు రజత పతకాలు (సిల్వర్ మెడల్స్) కైవసం చేసుకున్నారు. స్వర్ణ పతకాలు సాధించిన జి. ఆంజనేయులు, పి. అభిలాష్‌లు త్వరలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. దిగంబర్ రావు తెలిపారు. గ్రామీణ స్థాయి పాఠశాల నుంచి రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక కావడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

?ఈ సందర్భంగా పతకాలు సాధించిన విద్యార్థులను, వారికి నిరంతరం శిక్షణ ఇచ్చి ప్రోత్సహించిన వ్యాయామ ఉపాధ్యాయులు (పీఈటీ) సంగ్రామ్‌ను ప్రధానోపాధ్యాయులు,




ఉపాధ్యాయ బృందం, పాఠశాల సిబ్బందితో పాటు గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీలలోనూ ప్రతిభ చూపి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

# యథేచ్ఛగా మట్టి మొరం మాఫియా దందా






మెదక్ అక్టోబర్ 02: (సందేశం టైమ్స్) మెదక్ ప్రతినిధి:

సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలంలోని వెండికోల్,లింగంపల్లి, వెంకట కిష్టాపూర్ గ్రామాల శివారులోని కాముని చెరువు లో అక్రమ మట్టి తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. గ్రామాలలో రోడ్లు వేస్తున్నామంటూ పేరు చెప్పి, ప్రభుత్వ అనుమతులు ఉన్నాయని నమ్మబలుకుతూ కొందరు వ్యక్తులు గత నెల రోజులుగా టిప్పర్ల కొద్దీ మొరం,మట్టిని అక్రమంగా తరలించి బయటకు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అసలేం జరుగుతోందివెంకట కిష్టాపూర్, లింగంపల్లి,వెండికోల్ శివారులోని కాముని చెరువు లో పరిసర ప్రాంతాల్లో ఉదయం నుండి రాత్రి వరకు జేసీబీ లతో ఇటాచిలతో మట్టిని తవ్వి టిప్పర్లలో నింపుతు రాత్రి పగలు అనే తేడా లేకుండా రోజుకు వందల టిప్పర్ల వరకు మొరం బయటకు తరలిస్తున్నట్లు గ్రామస్తులు చెబుతున్నారు. గ్రామంలో రోడ్డు వేయడానికి కొద్దిపాటి మట్టి తీసుకెళ్తున్నామని మొదట చెప్పిన వారు,గ్రామ పంచాయతీ పర్మిషన్ మరియు మండల తహసీల్దార్ అనుమతులు లేకుండా ఇప్పుడు ఏకంగా దందాగా మార్చి వ్యాపారం చేస్తున్నారని వాపోతున్నారు. అధికారుల నిర్లక్ష్యం:చౌటకూర్ మండల తహసీల్దార్ కు గ్రామ ప్రజలు పిర్యాదు చేయడం తో వుంటావుటిన వచ్చిన అధికారులు అక్కడి నుండి తిప్పర్లను తీసుకొచ్చి పోలీస్ స్టేటస్ కు తరలించకుండా గంటల తరబడి రోడ్ పై నిలబెట్టి ఏమ్ చేస్తున్నారు అంటూ ఆరోపించారు. ఇంత జరుగుతున్నా రెవెన్యూ, మైనింగ్ అధికారులు పట్టించుకోవడం లేదని, కళ్ళుండి కూడా చూడనట్లు వ్యవహరిస్తున్నారని గ్రామ ప్రజలు మండిపడుతున్నారు. అక్రమ తవ్వకాల వల్ల భూగర్భ జలాలు అడుగంటడంతో పాటు, పంట పొలాలు దెబ్బతినే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. గ్రామస్తుల డిమాండ్:ఈ అక్రమ మట్టి దందాపై వెంటనే

# నిజాంపేటలో ఉచిత వైద్య శిబిరం నిర్వహణ

మెదక్ సందేశం టైమ్స్ ప్రతినిధి అక్టోబర్ 02




మెదక్ జిల్లా, నిజాంపేటలో గుండె, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను ముందుగానే గుర్తించి సకాలంలో చికిత్స పొందేందుకు ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని డీజేపీఓ ఎస్సీ నర్సింహారెడ్డి సూచించారు. గురువారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత గుండె, క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనారోగ్య లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా ముందస్తు పరీక్షలు చేయించుకోవాలని, శిబిరంలో వైద్యులు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి సలహాలు అందించారని తెలిపారు. 2బీసీలకు కనీసం ఒక ఎమ్మెల్సీ స్థానం ఇవ్వాలి మెదక్ సందేశం టైమ్స్ ప్రతినిధి అక్టోబర్ 02 మెదక్ జిల్లా రామాయంపేటలో బీసీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షుడు ముట్టు గంగారం గురువారం మాట్లాడుతూ 2027 మార్చిలో ఖాళీ కానున్న రెండు ఎమ్మెల్సీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులకు కేటాయిస్తే బీసీలను అవమానించినట్లేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఎమ్మెల్సీ అభ్యర్థులపై పునరాలోచించి కనీసం ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని బీసీలకు కేటాయించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.
21

# ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలకు హైకోర్టు గ్రీన్‌సిగ్నల్.. ఆరు వారాల్లో ఎన్నికల ప్రక్రియ ప్రారంభించాలని ఆదేశం




అమరావతి, అక్టోబర్ 02 సందేశం టైమ్స్ ప్రతినిధి:

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు హైకోర్టు మార్గం సుగమం చేసింది. స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోలను హైకోర్టు కొట్టివేసిన నేపథ్యంలో, ఎన్నికల ప్రక్రియను ఆరు వారాల్లో ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. అలాగే సమగ్ర ఇంటింటి సర్వే (ూ×=) పూర్తయ్యే వరకు ఎన్నికలు నిర్వహించవద్దంటూ దాఖలైన అభ్యర్థనను కూడా న్యాయస్థానం తోసిపుచ్చినట్లు తాజా నివేదికలు వెల్లడించాయి. దీంతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం, అధికార యంత్రాంగం ఏర్పాట్లను వేగవంతం చేయనుంది. మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల షెడ్యూల్ తదితర అంశాలపై తదుపరి అధికారిక ప్రకటనలు వెలువడాల్సి ఉంది.

# ఇంటికెళ్లి జొన్న రొట్టెలు చనిగాకూర టిఫిన్ బాక్సులు కట్టుకొని

దళిత జర్నలిస్టుల 11వ రాష్ట్రమహాసభనువిజయవంతం చేయాలని

మెదక్ అక్టోబర్ 02: (సందేశం టైమ్స్)

వట్పల్లి మండల్ లో తిరిగి వస్తున్న ప్రచారం చేస్తున్న దళిత జర్నలిస్టులు బుచ్చయ్య రాజు ప్రచారంలో సమయంలో యాక్సిడెంట్ కావడంతో ఇంటికాడ కూర్చున్న రిపోర్టర్ పోచయ్య ఒక





ప్రదేశంలో కూర్చుని ఇంటి నుండి తెచ్చుకున్న జొన్నరొట్టెలనుతింటున్నటువంటి ఆందోల్ జర్నలిస్టులు ఎందుకంటే హోటల్లో తినడంతో డబ్బులు వృధా మరియు ఆరోగ్యాలు చెడిపోతాయని ఆలోచనతో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది రూపాయి రూపాయి కూడా పెడితే వంద రూపాయలు ఎలా జమవుతాయో అలా మనం హోటల్లో తినే డబ్బులు వృధా కావడం తోటి ఆ డబ్బులు మీటింగ్ కు ఏదోరకంగాఉపయోగపడతాయని పోతున్న సందర్భంలో పెట్రోల్ గాని అత్యవసర సమయాలకు ఉపయోగపడతాయని ఆలోచనతోని ఇంటికాడ చేసినటువంటి వంటను టిఫిన్ బాక్సులు కట్టుకొని ప్రచారం చేస్తున్న అందోల్ టీం సందేశం ఇస్తున్నాం. రాజు బుచ్చయ్య శ్రమకు ఫలితం దక్కాలని కోరుకుంటున్న రిపోర్టర్ పోచయ్య

# వయోవృద్ధులకు న్యాయ సేవలు, పోషణ సంక్షేమ చట్టాల పై అవగాహన సదస్సు

**సందేశం టైమ్స్ సూర్యాపేట జిల్లా**

డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి కే. భవ్య, తల్లిదండ్రులు మరియు వయోవృద్ధుల పోషణ మరియు సంక్షేమం, పౌరసత్వ చట్టం, 2007 మరియు నల్సా వయోవృద్ధులకు న్యాయ సేవలు పథకం, 2016 పై న్యాయ అవగాహన కార్యక్రమం ఈరోజు గురువారం నాడు సూర్యాపేటలోని భాష్య నాయక్ తండా వద్ద ఉన్న స్నేహ నిలయంలో వయోవృద్ధుల గృహం, శారీరక మరియు మానసిక వైకల్యాలు గల వ్యక్తుల గృహం న్యాయ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా న్యాయ



సేవ అధికార సంస్థ కార్యదర్శి కే. భవ్య వారికి బిస్కెట్స్ అండ్ బ్రేడ్స్ ప్యాకెట్స్ను అందించారు. వికలాంగులు మరియు వయోవృద్ధులతో మాట్లాడి వారి సమస్యలను, వారి యొక్క ఆరోగ్య విషయాలను మరియు సరైన ఆహారం అందిస్తున్నారో లేదో అడిగి వృద్ధులు,వికలాంగులకు వారి పెన్షన్ సమయానికి వస్తుందా లేదా అని అడిగారు. రాని వారి వివరాలు పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని స్నేహనిలయం కార్యనిర్వాహకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ తల్లమల్ల హసేన్, డి. ఎల్. ఎస్. ఎ నామినేటెడ్ మెంబర్ గుంటూరు మధు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బట్టిపల్లి ప్రవీణ్ కుమార్ , కే .ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

# నూతన సి సి రోడ్డును ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ..

**అక్టోబర్ 02(సందేశం టైమ్స్ స్టేట్ కోఆర్డినేటర్ బి. సంగమేశ్వర్)**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గందనగల్ గిద్దా మండల పరిధిలోని మెగా తండా గ్రామ పంచాయతీకి చెందిన శ్యామ తండాలో ఉపాధి హామీ (వీ+చీ=జు+ూ) పథకం కింద మంజూరైన రూ. 5 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గగారు ఈరోజు ముఖ్య అతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ... తండాల్లోని ప్రజలకు రవాణా ఇబ్బందులు కలగకుండా అంతర్గత రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని చిత్తశుద్ధితో అమలు చేస్తోందని, మౌలిక వసతులైన రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు వంటి సౌకర్యాల కల్పనకు నిధుల కొరత లేకుండా చూస్తామని స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని ప్రతి మారుమూల తండాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తమ తండాలో సీసీ రోడ్డు నిర్మించి రవాణా కష్టాలు తీర్చినందుకు తండావాసులు, స్థానికులు ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు, పంచాయతీరాజ్ అధికారులు మరియు శ్యామ తండా గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ బండారు రాజాకు ఘన సన్మానం

**సందేశం టైమ్స్ సూర్యాపేట జిల్లా**

ఇటీవల రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ గా ఎన్నికైన బండారు రాజాను గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరిని ఎంతో ఆప్యాయతగా పలకరిస్తూ అందరితోటి అజ్ఞాతశత్రువుగా పేరు సంపాదించుకున్న బండారు రాజా మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలలో ఎంతోమంది కి రక్తము సరిపోక ప్రాణాలు కోల్పోతుంటారని, రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా ఎల్లవేళలా రక్తము అందుబాటులో ఉండే విధంగా కృషి చేయాలని తెలిపారు. వీరి వెంట బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు రజాక్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మాజీ జెడ్పిటిసి జీడి బిక్షము, నాయకులు గుజ్జ యుగేందర్, గాలి సాయి, కొండపల్లి సాగర్ రెడ్డి, మీలా వంశీ, వాంకుడోత్ వెంకన్న, మద్దెల వీరస్వామి, అమరవాది శ్రవణ్ , కొల్లూరు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్యానికి అండగా.. ప్రతి శుక్రవారం ఉచిత వైద్య పరీక్షలు

**జహీరాబాద్, అక్టోబర్ 02(సందేశం టైమ్స్ ప్రతినిధి):**

ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా జహీరాబాద్ పట్టణంలోని శ్రీ విజయ కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ప్రతి శుక్రవారం ఉచిత హెల్త్ చెకప్ నిర్వహిస్తున్నట్లు ఆస్పత్రి నిర్వాహకులు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించే ఈ ఉచిత వైద్య శిబిరంలో ఉచిత ఓపీ కన్సల్టేషన్‌తో పాటు ఈసీజీ, రక్తంలో షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అసిడిటీ, గ్యాస్, కడుపునొప్పి, అజీర్ణం, మలబద్ధకం, విరేచనాలు, పైల్స్, ఫిషర్, ఫిస్టులా, హెర్నియా, లివర్, ప్యాంక్రియాస్, గాల్‌బ్లాడర్ స్టోన్స్, అపెండిక్స్, థైరాయిడ్, డయాబెటిస్, బీపీ తదితర ఆరోగ్య సమస్యలకు వైద్యుల సలహాలు అందించనున్నట్లు తెలిపారు. డా. విజయలక్ష్మి (వీదీదీూ, ఖీ.ణ×ూాదీ), డా. వివేకానంద దాల్సింగే (వీదీదీూ, మీూ, ఐచీదీ, ఖీ×ూ+జుూ, ఖీహిూూ, ఖీూూూ) వైద్య సేవలు అందించనున్నట్లు వెల్లడించారు. జహీరాబాద్ పట్టణంలోని డీసీఎంఎస్ కాంప్లెక్స్, భవానీ మందిర్ రోడ్‌లో ఈ ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉచిత వైద్య పరీక్షల కోసం 6302411235 నంబర్‌లో సంప్రదించి ముందస్తు అపాయింట్‌మెంట్ తీసుకోవాలని ఆస్పత్రి నిర్వాహకులు కోరారు.




# బ్యాంకింగ్, బీమా యాప్‌లలోనే ఆధార్ ఫేస్ అథెంటికేషన్.. కేవైసీ మరింత సులభతరం

**న్యూఢిల్లీ, అక్టోబర్ 02 సందేశం టైమ్స్ ప్రతినిధి**




ఆధార్ ఆధారిత సేవలను మరింత వేగవంతంగా, సౌకర్యవంతంగా అందించేందుకు భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (ఖ×ణూా×) ఫేస్ అథెంటికేషన్ విధానంలో కీలక మార్పులు తీసుకొచ్చింది. ఇకపై ఆధార్ ఫేస్ ఆర్డీ లేదా ఇతర బాహ్య యాప్‌లను ప్రత్యేకంగా ఇన్‌స్టాల్ చేసుకుని ఒక యాప్ నుంచి మరో యాప్‌కు మారాల్సిన అవసరం లేకుండా, సంబంధిత బ్యాంకింగ్, బీమా, ఫిన్‌టెక్ యాప్‌లలోనే నేరుగా ఆధార్ ఫేస్ అథెంటికేషన్ నిర్వహించుకునే సౌకర్యం అందుబాటులోకి రానుంది. దీంతో సింగిల్ యాప్ ద్వారానే కేవైసీ ప్రక్రియను వేగంగా పూర్తి చేసుకునే అవకాశం కలుగుతుందని అధికారులు వెల్లడించారు. డిజిటల్ కేవైసీతో పాటు వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల నమోదు ప్రక్రియ కూడా మరింత సులభతరం కానుందని తెలిపారు. అదే సమయంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×), మెషిన్ లెర్నింగ్ ఆధారిత 'లైవ్‌నెస్ డిటెక్షన్' సాంకేతికతను ఉపయోగించడం ద్వారా నకిలీ ఫొటోలు, డీప్‌ఫేక్ వీడియోల ఆధారంగా జరిగే మోసాలను గుర్తించి అడ్డుకునే సామర్థ్యం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు.

# ఇంద్రకీలాద్రి దసరా శరన్నవరాత్రి మహోత్సవాలకు మంత్రి నారా లోకేష్‌కు ఆహ్వానం

**అమరావతి, అక్టోబర్ 02 సందేశం టైమ్స్ ప్రతినిధి:**



విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న జగన్మాత శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో ఈ నెల 11వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్న దసరా శరన్నవరాత్రి మహోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరుకావాల్సిందిగా రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్‌ను ఆలయ అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా వేద పండితులు మంత్రికి ఆశీర్వచనాలు అందించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేశారు. దసరా ఉత్సవాలకు రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా దర్శన క్యూలైన్లు, రవాణా, తాగునీరు, ప్రసాదాల పంపిణీ తదితర ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని, పటిష్టమైన భద్రతా చర్యలు అమలు చేస్తూ అమ్మవారి పవిత్ర శరన్నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవోపేతంగా విజయవంతం చేయాలని మంత్రి సంబంధిత అధికారులకు సూచించారు.

# తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి వ్యవస్థాపకులు గోపి రజక జన్మదిన వేడుకలు ఘనంగా

**సందేశం టైమ్స్ ।అందోల్ నియోజకవర్గం కో ఆర్డినేటర్ అక్టోబర్.2**




తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి వ్యవస్థాపకులు గోపి రజక జన్మదిన వేడుకలను అభిమానులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి గోపి రజకకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయనకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రజక సమితి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.

# మహిళలు, బాలికల భద్రతకు షీ టీమ్‌ల నిరంతర నిఘా

మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్

మెదక్ అక్టోబర్ 02: (సందేశం టైమ్స్) మెదక్ ప్రతినిధి




మెదక్ జిల్లాలో మహిళలు,బాలికలభద్రతకు షీ టీమ్‌లు నిరంతరం నిఘా కొనసాగిస్తున్నాయని జిల్లాఎస్పీడి.వి.శ్రీనివాసరావుఐపీఎస్‌తెలిపారు.సెప్టెంబర్ నెలలో ఈవ్‌టీజింగ్, మహిళలను వేధించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి 64 మందినిరెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నామని,67మందికి కౌన్సెలింగ్ నిర్వహించామని వెల్లడించారు. ఈ చర్యల్లో భాగంగా 4 ఈ-పెట్టి కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ తెలిపారు.జిల్లావ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్లు, రద్దీగా ఉండే ప్రాంతాల్లో మహిళలు, బాలికల భద్రత,ఈవ్‌టీజింగ్ నివారణ, సైబర్ నేరాలపై 44అవగాహనకార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. మహిళలు, బాలికలు ఎలాంటి వేధింపులకు గురైనా భయపడకుండా వెంటనేపోలీసులనుఆశ్రయించాలని సూచించారు.మహిళలు, బాలికల భద్రత విషయంలో పోలీసులు మరింత అప్రమత్తంగా పనిచేస్తారని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ స్పష్టం చేశారు.

# కిక్ బాక్సింగ్ విజేతలకు అందించే బహుమతులు, మెడల్స్ ను ఆవిష్కరించిన జగ్గారెడ్డి

సంగారెడ్డిలో నేడు ఫ్రీడమ్ ఫైటర్స్ మెమోరియల్ కిక్ బాక్సింగ్ చాంపియన్‌షిప్...

అక్టోబర్ 02 (సందేశం టైమ్స్ స్టేట్ కోఆర్డినేటర్ బి.సంగమేశ్వర్)



సంగారెడ్డి పట్టణంలోని చౌహాన్ ఫంక్షన్ హాల్‌లో అక్టోబర్ 2న నిర్వహించనున్న ఫ్రీడమ్ ఫైటర్స్ మెమోరియల్ కిక్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌కు సంబంధించిన ఏర్పాట్లు పూర్తవుతున్నాయి. ఈ పోటీల్లో విజేతలకు అందజేయనున్న మెడల్స్, బహుమతులను గురువారం నిర్వాహకులు ఖాజు వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు.క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీయడంతో పాటు యువతను క్రీడల వైపు ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కిక్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌ను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొననున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రాండ్ మాస్టర్ ఎండీ సాజిద్, నాయకులు బొంగుల రవి, కూన సంతోష్, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హఫీజ్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాతలకు ఘన సన్మానం..

-రక్తదాతల సేవలు అభినందనీయం: డీఎస్పీ మధుసూదన్

సందేశం టైమ్స్

జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిస్వార్థంగా రక్తదానం చేస్తున్న రక్తదాతలను ఘనంగా సన్మానించారు. కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్, ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్‌క్రాస్ జిల్లా సమన్వయ సభ్యులు డాక్టర్ బాలు రక్తదాతలను సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా లక్ష్మక్కపల్లి రవికుమార్ (దోమకొండ), ఎండీ వాజిద్ (ఏఆర్ కానిస్టేబుల్), బద్దం నిశాంత్ రెడ్డి (భిక్నూరు), ఎండీ జమీల్ అహ్మద్, పర్వ వెంకటరమణలను సన్మానించారు.

# "జనం బిడ్డ" కు జన్మదిన శుభాకాంక్షలు....!

– ప్రజల మనిషిగా, నిరంతరం జనం కోసం కష్టపడే నాయకుడు..!

సందేశం టైమ్స్

గజ్వేల్ : జగదేవపూర్ పేరెత్తితే గుర్తుకొచ్చే రాజకీయ నాయకుడు కంచర్ల స్వామి.... ఆయనంటే కొందరికి ప్రాణం...మరికొందరికి ఆశ..శ్వాస. ప్రజల కోసం కష్ట పడటం, పదవుల కోసం కాకుండా నమ్మిన సిద్ధాంతం కోసం, ఇచ్చిన మాటను నిలుపుకోవడం కోసం ఆయన పడిన కష్టం నచ్చిందని అభిమానులు చెప్తారు..

'స్వామి ' ప్రస్థానం. .....!!

పేరు : కంచర్ల స్వామి తల్లి/తండ్రి : సత్తమ్మ – అంజయ్య గ్రామం : తిగుల్ నర్సాపూర్ మండలం : జగదేవపూర్ జిల్లా : సిద్దిపేట సాధారణ వ్యవసాయ కుటుంబం లో పుట్టిన వ్యక్తి, ఉన్నత చదువులు చదువుకున్నప్పటికీ ప్రజా సేవ చేయాలనే లక్ష్యం తో టీ ఆర్ ఎస్ లో సామాన్య కార్య కర్తగా రాజకీయ జీవితం ప్రారంభించి ప్రజా సేవ కోసం అనునిత్యం ప్రజల్లో. .....!!! టీ ఆర్ ఎస్ లో తొలుత సామాన్య కార్యకర్త గా.....!! తొలుత టీ ఆర్ ఎస్ లో సామాన్య కార్యకర్త గా గ్రామంలో అందరితో కలుపుగోలుగా వుంటూ ఆక్టివ్ మెంబెర్ గా మంచి పేరు సంపాదించుకున్నాడు. తరువాత గ్రామ అధ్యక్షుడిగా ...!! టీ ఆర్ ఎస్ లో యాక్టీవ్ గా వర్క్ చేయడం వల్ల గ్రామం లో ఉప సర్పంచ్, గా తన సేవలను కొనసాగిస్తూ,మండల ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు, మచ్చ లేని నాయకునిగా, .....!! పది సంవత్సరాల నుండి రాజకీయాలలో ఉన్న మచ్చ లేని నాయకునిగా అందరిని కలుపుకొని పోయే మృదు స్వభావిగా పార్టీలకు అతీతంగా అందరు ఇష్టపడే నాయకునిగా మంచి గుర్తింపు. యువతకు ఆదర్శంగా,...!! మండలంలోని యువతకు ఆదర్శనంగా ప్రజా సేవ చేయాలనే స్ఫూర్తిని కలిగిస్తూ ఒక తమ్ముడిలా అన్న గా గుర్తింపు. వ్యవసాయదారునిగా, ...!!నిత్యం ప్రజా సేవలో ఉన్నా తన వ్యవసాయం తానే చేసుకుంటూ గ్రామం లో ఆదర్శంగా నిలుస్తున్నారు, ప్రస్తుతం మండల ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు గా.....!!ప్రస్తుతం తెరాస లో క్రియాశీలక నాయకునిగా మండల ఉప సర్పంచ్ అధ్యక్షుడిగా సేవాలాందిస్తున్నారు.యువ నాయకత్వానికి నిలువెత్తు రూపం.. సమస్యల పరిష్కారమే శ్వాసగా కంచర్ల స్వామి ప్రస్థానం..!రాజకీయాల్లో యువత పాత్ర పెరిగినప్పుడే సమాజంలో ఆశించిన మార్పు వస్తుంది. ఆ మార్పును క్షేత్రస్థాయి నుంచి చూపిస్తూ, తన సేవా నిరతితో ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్న అభ్యుదయ యువ నాయకుడు కంచర్ల స్వామి. తీగుల్ నర్సాపూర్ గ్రామ ప్రజల ముద్దుబిడ్డ గ్రామ ఉపసర్పంచ్‌గా ప్రస్థానం ప్రారంభించిన ఆయన, నేడు జగదేవపూర్ మండల ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా ఎదిగి, యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

నమ్మకమే పెట్టుబడిగా.. చిన్న వయసులోనే పెద్ద బాధ్యత..!

గ్రామాల్లో ప్రజా సమస్యలపై అవగాహన, వాటిని పరిష్కరించాలనే తపన కంచర్ల స్వామిని రాజకీయాల వైపు నడిపించాయి. నిరంతరం ప్రజల్లో ఉంటూ, వారి కష్టసుఖాలను పంచుకుంటూ తీగుల్ నర్సాపూర్ గ్రామస్తుల నమ్మకాన్ని గెలుచుకున్నారు. ఆ నమ్మకమే ఆయనను ఉపసర్పంచ్‌గా నిలబెట్టింది. పదవి కేవలం అధికారం కాదు, అదొక బాధ్యత అని నమ్మిన స్వామి.. గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ అందరి ప్రశంసలు అందుకున్నారు.మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవ ఎన్నిక – తిరుగులేని నాయకత్వం..!స్వామిని నాయకత్వ పటిమ, అందరినీ కలుపుకుపోయే తత్వం కేవలం సొంత గ్రామానికే పరిమితం కాలేదు. జగదేవపూర్ మండల పరిధిలోని ఉపసర్పంచ్‌లందరికీ ఒక భరోసాగా మారారు. ఫలితంగా, జగదేవపూర్ మండల ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎల్లమ్మ ఆలయ ప్రాంగణంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మండల ప్రజాప్రతినిధులు ఆయనపై ఉంచిన నమ్మకం, స్వామి సంపాదించుకున్న విశ్వసనీయతకు నిదర్శనం.



ఇచ్చిన మాటకు కట్టుబడి.. సమస్యల పోరాటమే లక్ష్యంగా:

"నన్ను నమ్మి ఈ బాధ్యతను అప్పగించిన ప్రతి ఒక్కరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటాను. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటాను" అని ప్రకటించిన కంచర్ల స్వామి, ఆ దిశగానే అడుగులు వేస్తున్నారు. మండలంలోని ఉపసర్పంచ్‌లకు ఎలాంటి సమస్యలు ఎదురైనా, నిధుల కొరత ఉన్నా లేదా స్థానిక పాలనలో ఇబ్బందులు వచ్చినా.. తాను ముందుండి అధికారులతో, ప్రభుత్వంతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తానని ఆయన ఇచ్చిన హామీ ప్రజాప్రతినిధుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

సమర్థవంతమైన పాలన – భవిష్యత్ ఆశాకిరణం:

చిన్న వయసులోనే మండల స్థాయి ఫోరం అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి, ప్రజాప్రతినిధుల హక్కుల కోసం, గ్రామాల అభివృద్ధి కోసం శ్రమిస్తున్న కంచర్ల స్వామి వంటి యువ నాయకులు నేటి సమాజానికి ఎంతో అవసరం. కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా, సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ చురుగ్గా పాల్గొంటూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి ఆయన సిద్ధమవుతున్నారు. జగదేవపూర్ మండల అభివృద్ధిలో కంచర్ల స్వామి నాయకత్వం ఒక మైలురాయిగా నిలుస్తుందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు...!

# వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

– జర్నలిస్టులపై దాడులు, బెదిరింపులు, అక్రమ కేసులు ఆపాలి

– టీజేఎంయూ మహాసభను జయప్రదం చేయాలి

– సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి

సందేశం టైమ్స్

ములకలపల్లి : ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా కీలక పాత్ర పోషిస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని మూకమామిడి సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి కోరారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, బెదిరింపులు, అక్రమ కేసులు, వేధింపులను అరికట్టేందుకు ప్రభుత్వం సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ (టీజేఎంయూ) ఆధ్వర్యంలో అక్టోబర్ 8న అశ్వారావుపేటలో జరగనున్న నియోజకవర్గ ప్రథమ మహాసభను విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. గురువారం మూకమామిడిలో టీజేఎంయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి ఉదయ రాఘవేంద్ర అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో యూనియన్ కరపత్రాన్ని ఆవిష్కరించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి మాట్లాడుతూ.. ఎండనక, వాననక అహోరాత్రులు శ్రమిస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే జర్నలిస్టుల సేవలు అభినందనీయమన్నారు. సమాజం కోసం పనిచేస్తున్న జర్నలిస్టులకు వృత్తిపరమైన



భద్రత, ఆరోగ్య భద్రత, ఇళ్ల స్థలాలు వంటి కనీస సౌకర్యాలు అందకపోవడం బాధాకరమన్నారు. ప్రజా సమస్యలను నిర్భయంగా రాస్తున్న జర్నలిస్టులపై బెదిరింపులు, దాడులు, అక్రమ కేసులు, వేధింపులు జరగకుండా ప్రభుత్వం ప్రత్యేక రక్షణ చర్యలు చేపట్టాలని ఆమె అన్నారు. వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. టీజేఎంయూ రాష్ట్ర అధ్యక్షులు ఇనపనూరి ప్రభాకర్ నాయకత్వంలో జర్నలిస్టుల హక్కుల కోసం కొనసాగుతున్న ఉద్యమానికి తమ తరఫున పూర్తి మద్దతు ఉంటుందని కోర్సా ఆదిలక్ష్మి తెలిపారు. 10 ప్రధాన డిమాండ్ల సాధన కోసం మహాసభ అక్టోబర్ 8న అశ్వారావుపేటలోని కెమిలాయిడ్స్ గెస్ట్ హౌస్ వేదికగా టీజేఎంయూ అశ్వారావుపేట నియోజకవర్గ ప్రథమ మహాసభ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా రంగాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు ఐక్యంగా తరలివచ్చి మహాసభను విజయవంతం చేయాలని సర్పంచ్ కోరారు.వర్కింగ్ జర్నలిస్టుల హక్కులు, వృత్తి భద్రత తదితర అంశాలతో కూడిన 10 ప్రధాన డిమాండ్ల సాధన కోసం నిర్వహిస్తున్న ఈ మహాసభను విజయవంతం చేయడం ద్వారా జర్నలిస్టుల ఐక్యతను చాటాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీజేఎంయూ నాయకులు, నియోజకవర్గ పాత్రికేయులు ఎన్. సుబ్బారావు, రాములు, పి సత్యనారాయణ, ఎన్. హనుమంత్, మండల నాయకులు, పాత్రికేయులు గంట వెంకటేశ్వర్లు, ఈసం విజయ్, గద్దం వెంకటేష్, శేషు, రవిచంద్, రాము, నరసింహారావు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు

- వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య



సందేశం టైమ్స్
స్టేషన్ ఘనపూర్ మండలం అక్కపల్లి గూడెం నుండి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు యార కొమురెల్లి ఆధ్వర్యంలో సుమారు 20మంది బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం హన్మకొండ కనకదుర్గ కాలనిలోని నివాసంలో వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరడానికి అన్ని వర్గాల ప్రజలు ఆకర్షితులు అవుతున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతీ సంక్షేమ పథకం పేద ప్రజలకు ఉపయోగపడుతుందని అనడానికి కాంగ్రెస్ పార్టీలోకి జరుగుతున్న చేరికలే నిదర్శనమని పేర్కొన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసుకోవడంతో పాటు మనందరం కలిసి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బొమ్మగాళ్ల పెద్రు, యార్ల మహిపాల్, చిన్నోజు జీవన్, కూసరాజు, అనుముల అనిల్, అనుముల అశోక్, బొమ్మగాళ్ల అఖిల్, బొమ్మగాళ్ల సురేష్, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలల గెస్ట్ లెక్చరర్లకు ఉద్యోగ భద్రతతో కూడిన వేతనాలు మంజూరి చేయాలి.

ఆబాద్ పార్టీ అద్యక్షుడు హస్సన్

సందేశం టైమ్స్
తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో అనేక సంవత్సరాలుగా గెస్ట్ లెక్చరర్లు అంకితభావంతో విద్యార్థులకు బోధిస్తూ, కళాశాలల విద్యా కార్యక్రమాలను నిరంతరం కొనసాగించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. అయితే దీర్ఘకాలంగా సేవలందిస్తున్నప్పటికీ గెస్ట్ లెక్చరర్లు ఉద్యోగ భద్రత, వేతనాలు, సేవాకాలం, సెలవులు మరియు ఇతర సేవా ప్రయోజనాల విషయంలో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టోలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలల గెస్ట్ ఫ్యాకల్టీ పారితోషికాన్ని నెలకు ?52,000కు పెంచుతామని హామీ ఇచ్చింది. అదే మేనిఫెస్టోలో విద్యాసంస్థల్లో ఖాళీ సిబ్బంది పోస్టులను భర్తీ చేస్తామని కూడా పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గెస్ట్ లెక్చరర్ల డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిశీలించి అమలు చేయాలని ఆబాద్ పార్టీ డిమాండ్ చేస్తుంది.



**మా ప్రధాన డిమాండ్లు**

1. 52,000 నెలవారీ పారితోషికం అమలు 2023 మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల గెస్ట్ లెక్చరర్లకు నెలకు ?52,000 పారితోషికాన్ని వెంటనే అమలు చేయాలి. 2. 12 నెలల వేతనం గెస్ట్ లెక్చరర్లు విద్యా సంవత్సరానికి మాత్రమే కాకుండా ఏడాది పొడవునా విద్యార్థులకు, కళాశాలలకు సంబంధించిన విద్యా కార్యక్రమాల్లో సేవలందిస్తున్నందున 12 నెలలకు వేతనం చెల్లించే విధానం అమలు చేయాలి. 3. ఆటో-రిన్యూవల్ విధానం ఏళ్లుగా అదే కళాశాలలో అర్హతతో, ఎలాంటి ప్రతికూల రికార్డు లేకుండా పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్ల సేవలను ప్రతి సంవత్సరం కొత్త నోటిఫికేషన్ ద్వారా నిలిపివేసే విధానాన్ని తొలగించి ఆటో-రిన్యూవల్ విధానం అమలు చేయాలి. 4. ఉద్యోగ భద్రత దీర్ఘకాలంగా సేవలందిస్తున్న అర్హులైన గెస్ట్ లెక్చరర్లకు తగిన ఉద్యోగ భద్రత కల్పించేందుకు ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని రూపొందించాలి. 5. ఖాళీ రెగ్యులర్ పోస్టుల భర్తీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఖాళీగా ఉన్న రెగ్యులర్ అధ్యాపక పోస్టులను పాత పద్ధతిలో భర్తీ చేయాలి. అయితే దీర్ఘకాలంగా సేవలందిస్తున్న గెస్ట్ లెక్చరర్ల అర్హతలు, అనుభవం మరియు సేవా కాలాన్ని నిబంధనలకు అనుగుణంగా తగిన విధంగా పరిగణనలోకి తీసుకోవాలి. 6. వేతనాలు సకాలంలో చెల్లింపు గెస్ట్ లెక్చరర్లకు నెలల తరబడి వేతనాలు ఆలస్యం కాకుండా ప్రతి నెలా నిర్ణీత తేదీలో వేతనాలు చెల్లించే విధానం ఏర్పాటు చేయాలి. 12 నెలల జీతం కన్సలిడేట్ పే ఇచ్చే విధంగా నిర్ణయం తీసుకోవాలి 7. సేవా ప్రయోజనాలు అర్హత మేరకు వైద్య సెలవులు, ప్రసూతి సెలవులు మరియు ఇతర అవసరమైన కనీస సేవా ప్రయోజనాలను కల్పించాలి. 8. సేవా కాలానికి గుర్తింపు 5, 10 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలంగా సేవలందిస్తున్న గెస్ట్ లెక్చరర్ల సేవా అనుభవాన్ని అధికారికంగా పరిగణనలోకి తీసుకుని, భవిష్యత్ నియామకాల్లో నిబంధనలకు అనుగుణంగా తగిన ప్రాధాన్యత కల్పించాలి.

**కాలపరిమితితో కూడిన హామీకై డిమాండ్**

పై డిమాండ్లపై ప్రభుత్వం 30 రోజుల్లో ప్రాథమిక నిర్ణయం, 60 రోజుల్లో వేతనాలు మరియు సేవా విధానంపై స్పష్టమైన ఉత్తర్వులు, 90 రోజుల్లో ఉద్యోగ భద్రత, ఆటో-రిన్యూవల్ మరియు దీర్ఘకాలిక సేవా విధానంపై కార్యాచరణ ప్రణాళిక ప్రకటించాలని గెస్ట్ లెక్చరర్ల సమస్యలను కేవలం హామీలుగా కాకుండా నిర్దిష్ట కాలపరిమితిలో అమలు చేసే విధంగా లిఖితపూర్వక కార్యాచరణ హామీ ఇవ్వాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో నిరంతరం సేవలందిస్తున్న గెస్ట్ లెక్చరర్ల న్యాయమైన డిమాండ్లను మానవతా దృక్పథంతో పరిశీలించి, త్వరితగతిన సానుకూల

# దామోదర్ రెడ్డి ఆశయాలను కొనసాగించాలి

- ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి
- 11వ వార్డు రాయిని గూడెం లో విద్యార్థులకు అన్నదానం

సందేశం టైమ్స్
దివంగత నాయకులు, మాజీ మంత్రివర్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని 11వ వార్డు



రాయినిగూడెంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అన్నవితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. డీసీసీ కార్యదర్శి, మాజీ కౌన్సిలర్ ఎడ్ల గంగభవాని వీరమల్లు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్ష్మాది హాజరయ్యారు. ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు అన్నవితరణ చేశారు. సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ దామోదర్ రెడ్డి గారు ప్రజాసేవకు అంకితమైన నాయకుడిగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగానిలిచిపోయారని, ఆయన ఆశయాలు, ప్రజా సేవా స్ఫూర్తిని నేటి తరానికి అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మాచారెడ్డిలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం..

-రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి: మహమ్మద్ అలీ షబ్బీర్

సందేశం టైమ్స్
కామారెడ్డి నియోజకవర్గంలోని మాచారెడ్డి మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి మహమ్మద్ అలీ షబ్బీర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని అధికారులకు, సంబంధిత సిబ్బందికి సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు




అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ధాన్యం తూకం, నాణ్యత పరిశీలన, కొనుగోలు, చెల్లింపుల ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటించాలని సూచించారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ ఆధ్వర్యంలోని కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని కోరారు. రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మహమ్మద్ అలీ షబ్బీర్ పేర్కొన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాచారెడ్డి సొసైటీ చైర్మన్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నౌసిలాల్, మాచారెడ్డి గ్రామ సర్పంచ్ సంతోష్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, కామారెడ్డి సొసైటీ చైర్మన్ గూడెం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గణేష్ నాయక్, సొసైటీ డైరెక్టర్లు శ్రీధర్ రావు, ఆనంద్ రెడ్డి, లఖ్య నాయక్, నవీన్ రెడ్డి, వెంకట్ రాజు, పంతం స్వామి, వెంకట్ రెడ్డి, పీట్ల శ్రీనివాస్, సులోచన, లడ్డు, సర్పంచులు వినోద్ ప్రభాకర్, అనిల్, శంకర్ నాయక్, రాంచంద్రం, ఉపసర్పంచ్ రాజు, బన్సీలాల్, రాజిరెడ్డి, అజీజ్, సహకార సంఘం ప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబాన్ని పరామర్శించిన బీసీ ఉద్యమ నాయకులు వట్టే జానయ్య యాదవ్

సందేశం టైమ్స్
సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని తాళ్లగడ్డ కు చెందిన యేలుగూరి రవి తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీసీ ఉద్యమ నాయకులు వట్టే జానయ్య యాదవ్ వారి



కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ఏర్పుల రాజు, ఉప్పునూతల కోటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మిక ల సమస్యలు వెంటనే ప్రభుత్వం అధికారులు పరిష్కారం చేయాలని సిఐటియు గౌరవ సలహాదారులు బత్తుల వెంకటేశ్వర్లు డిమాండ్

సందేశం టైమ్స్
గురువారం 1న సారపాక సిఐటియు కార్యాలయంలో ఎస్. శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు లేబర్ ఇన్సూరెన్స్ అనేది లేకుండా ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్న పరిస్థితి ఉంది కానీ దానివల్ల కార్మికులకు రావలసిన ఇన్సూరెన్స్ జాప్యం జరుగుతుందని అట్లనే కొత్తగా పెట్టుకునే వారికి త్వరగా రెన్యువల్ చేయట్లేదని గతంలో లేబర్ ఇన్సూరెన్స్ కార్డు తీసుకున్న వారి రెన్యువల్ కావట్లేదని అప్డేట్ కాలేదని భద్రాచలం మణుగూరు కార్మికుల్ని తిప్పుతూ మళ్లీ కొత్తవి పెట్టుకోండి అనే చెప్పటం వల్ల కార్మిక కుటుంబాలకు రావాల్సిన డెలివరీ పెళ్లిళ్లకి మరణించిన వారికి రాకుండా పోయే పరిస్థితి కనపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు పరిష్కారం జరగట్లేదని సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కారం చేసే దిశగా ప్రభుత్వం అధికారులు చేయాలని కోరారు అంతేకాదు అనేకమైన నిబంధనల తోటి కొత్తగా ఇన్సూరెన్స్ చేపిచ్చు కోకుండా ఆటంకం పరుస్తున్న పరిస్థితి కూడా కనపడుతుందని అన్నారు చిన్నచిన్న సమస్యలు ఉన్నంత మాత్రాన కార్మికుడి కుటుంబానికి రావలసిన బెనిఫిట్స్ రాకుండా ఆపు చేస్తున్నారని అన్నారు ఇది ఇట్లాగే కొనసాగితే పెద్ద ఎత్తున ఆందోళన భవన నిర్మాణ కార్మికులు సిఐటియు



ఆధ్వర్యంలో చేయాల్సిన అవసరం వస్తుందని కూడా ఈ సందర్భంగా గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో తోట మల్లయ్య, రమణయ్య, ఓర్సు పండు, నూనె వెంకన్న ,శ్రీను, తదితరులు పాల్గొన్నారు